VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి, నల్గొండ : గురువారం 02.07.2026
సంపుటి : 08 సంచిక : 23 , పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com



ప్రజలకు అప్పులు కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు... కేటీఆర్, ఇదేనా మీ పదేండ్ల బీఆర్ఎస్ పాలన..?
- మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

# రెండో విడత రైతు భరోసా విడుదల

## రెండో విడతలో 10.68 లక్షల మందికి లబ్ధి

- మూడు ఎకరాల్లోపు రైతులకు పెట్టుబడి సాయం
- నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లలోకి రూ.1,590 కోట్లు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన
- 26.50 లక్షల ఎకరాలకు అందిన ఆర్థిక సాయం
- తొలి విడతలో రెండు ఎకరాల్లోపు రైతులకు ఊరట
- రూ.2,482 కోట్ల నిధులు పంచిన తెలంగాణ సర్కార్
- మొత్తం 54.96 లక్షల మంది అన్నదాతలకు అండ






**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**
రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం వరుసగా రెండో రోజు కూడా భారీ ఊరటనిస్తూ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. వానాకాలం సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో అన్నదాతలకు పెట్టుబడి కష్టాలు రాకూడదనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదలను వేగవంతం చేసింది. మంగళవారం నాడే మొదటి విడత కింద రెండు ఎకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన సర్కార్..

▶ మిగతా 2లో

## తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏమిటి?

- పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ విమర్శలు
- పన్నెండేళ్ల పాలనలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్న
- రాష్ట్రానికి న్యాయం చేయకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపణ


2


12

## తమిళనాట పొలిటికల్ హైడ్రామా

- విజయ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర

## నూతన సాంకేతికతను అందిపుచ్చుకోండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి: రాష్ట్రపతి

- కృత్రిమ మేధ, సమాచార విశ్లేషణలో నైపుణ్యం పెంచు కోవాలని సూచన
- ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవి ద్యాలయం తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి


12

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు, పతకాల ప్రదానం

## ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలోనూ ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక కేటాయింపులు చేయాలి



- మంత్రి సీతక్క నేతృత్వంలో మంత్రి పొంగులేటితో భేటీ అయిన ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**
ఐటీడీఏ (ITDA) పరిధిలోని ఆదివాసీ, గిరిజన ప్రాంతాలకు రెండో విడతలో అదనపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ మంత్రి సీతక్క నేతృత్వంలోని ఆదివాసీ గిరిజన ప్రజాప్రతినిధులు బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావ్, వెడ్మ బొజ్జు పటేల్, మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదివాసీ కుటుంబాల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసు కొస్తోందని, అందువల్ల ఏజెన్సీ ప్రాంతాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ▶ మిగతా 2లో

## కాంగ్రెస్ మంత్రుల మధ్య సఖ్యత లేదు: బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- ప్రభుత్వంలోనే విభేదాలు బయటపడుతున్నాయన్న వ్యాఖ్య
- ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికే కాంగ్రెస్ ప్రయత్నమని విమర్శ
- ఢిల్లీకి మూటలు


3

మోస్తున్నది కాంగ్రెస్ నాయకులేనని ఆరోపణ

## గ్రామీణ ఉపాధికి కొత్త చట్టం అమలు పనిదినాలు 125కు పెంపు

- నేటి నుంచి కొత్త ఉపాధి హామీ చట్టం అమల్లోకి
- వంద రోజుల పనికి బదులు ఇక 125 రోజుల ఉపాధి
- రోజువారీ కూలి రూ.300 నుంచి రూ.409 వరకు నిర్ణయం



- సిక్కింలోని కొన్ని పంచాయతీలకు రూ.450 ప్రత్యేక వేతనం
- 21 రాష్ట్రాల్లో కనిష్ఠ కూలి రూ.300గా కేంద్రం నిర్ణయం
- తెలంగాణలో రూ.308.. ఆంధ్రప్రదేశ్‌లో రూ.312 కూలి
- దక్షిణ రాష్ట్రాల్లో వేతనాల పెంపు మూడు శాతం లోపే
- కొన్ని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో 15 శాతానికి పైగా పెంపు

2

# సింధూ జలాల ఒప్పందంపై భారత్ ఉక్కుపాదం

- పాకిస్థాన్‌లో మొదలైన జలవనరుల భయం
- తీవ్ర ఆందోళనలో పాక్ అగ్రనేతలు
- భారత్ నిర్ణయంతో పాకిస్థాన్‌కు చుక్కలు
- సింధూ జలాల ఒప్పందం నిలిపివేతపై అక్కసు
- నీటిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు
- ఇస్లామాబాద్ సదస్సులో భిలావల్ భుట్టో హెచ్చరికలు

**ఇస్లామాబాద్ వెలుతురు జూలై 01:**
భారతదేశం తీసుకున్న ఒకే ఒక్క అంతర్జాతీయ నిర్ణయం ఇప్పుడు పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను ఊపిరి ఆడకుండా చేస్తోంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న సింధూ జలాల ఒప్పందంలో తన భాగస్వామ్యాన్ని భారతదేశం తాత్కాలికంగా నిలిపివేయడంతో పాకిస్థాన్ తీవ్రంగా ఉక్కి రిబిక్కిరవుతోంది. నదీ జలాలపైనే పూర్తిగా ఆధారపడి బతుకుతున్న పాక్, ఈ దెబ్బతో తీవ్రమైన ఆందోళనలో మునిగిపోయింది. తమకు రావలసిన నీటి సరఫరా ఎక్కడ


2

నిలిచిపోతుందోననే భయంతో పాకిస్థాన్‌కు చెందిన అగ్ర నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భారతదేశంపై తీవ్రమైన అక్కసు వెళ్లగక్కుతున్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారానికి తెరలేపుతున్నారు.ఇస్లామాబాద్ నగరంలో తాజాగా నిర్వహించిన ఒక అంతర్జాతీయ సదస్సులో పాకిస్థాన్ పీపుల్స్ పట్టీ చైర్మన్ భిలావల్ భుట్టో జర్దారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సింధూ జలాల అంశాన్ని ప్రస్తావిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.

## వాష్‌రూమ్‌లో దాచి.. తర్వాత బయటకు అయోధ్య విరాళాల చోరీలో సంచలన విషయాలు


2

- విరాళాల లెక్కింపు వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకున్న నిందితులు
- తాళాలు సంపాదించి ఎవరూ లేని సమయంలో నగదు అపహరణ
- సీసీటీవీ నిఘాపై పూర్తి అవగాహనతో చోరీకి పాల్పడిన ముఠా
- దొంగిలించిన నగదును వాష్‌రూమ్‌లో దాచి బయటకు తరలింపు
- ఎనిమిది మంది నిందితుల అరెస్టుతో వేగం పుంజుకున్న దర్యాప్తు
- విచారణలో కీలక విషయాలు వెల్లడించిన ప్రధాన నిందితుడు

## ఖజానా పెంపుపై సర్కార్ నజర్

- ఆదాయ వనరులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష



- లీకేజీలు అడ్డుకోవాలని అధికారులకు ఆదేశం
- రాష్ట్ర ఆదాయ సమీకరణపై సీఎం సమీక్ష
- బడ్జెట్ లక్ష్యాల సాధనే ధ్యేయం
- హెచ్ఎండీఏ, టీజీఐఐసీలకు కీలక బాధ్యతలు
- ఆదాయ మార్గాలను పెంచడంపై ప్రత్యేక దృష్టి

10

## కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు




- బీజేపీ పర్యటన ఫ్లాప్
- రెండు కోట్ల ఉద్యోగాలపై ప్రశ్న
- కాళేశ్వరంపై నిలదీత
- మత విద్వేషాలకు తావులేదు
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

10

# గ్రామీణ ఉపాధికి కొత్త చట్టం అమలు పనిదినాలు 125కు పెంపు

- కొత్త చట్టంతో వేతనాల సవరణకు కేంద్రం ఉత్తర్వులు

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్ చట్టం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కార్మికులకు కల్పించే పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. అలాగే కొత్త చట్టం కింద చెల్లించే రోజువారీ కూలి రేట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రకటించింది.కొత్త నిబంధనల ప్రకారం రోజువారీ వేతనాన్ని కనిష్ఠంగా రూ.300, గరిష్ఠంగా రూ.409గా నిర్ణయించారు. సిక్కింలోని మూడు ప్రత్యేక పంచాయతీల్లో మాత్రం రోజుకు రూ.450 చొప్పున కూలి చెల్లించనున్నారు.దేశంలోని 21 రాష్ట్రాల్లో రోజువారీ కూలి రూ.300గా నిర్ణయించారు. గుజరాత్, రాజస్థాన్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు పలు ఈశాన్య రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి.తెలంగాణలో రోజువారీ కూలిని రూ.308గా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.312గా నిర్ణయించారు. మహారాష్ట్రలో రూ.317, దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవ్‌లలో రూ.340, తమిళనాడులో రూ.345, పుదుచ్చేరిలో రూ.347 చొప్పున చెల్లించనున్నారు. కర్ణాటకలో రూ.382, కేరళలో రూ.401, గోవాలో రూ.406 రోజువారీ కూలి అమల్లో ఉంటుంది.వేతనాల పెంపులో రాష్ట్రాల మధ్య గణనీయమైన తేడా కనిపించింది. అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, బిహార్, ఝార్ఖండ్, అస్సాం, త్రిపుర, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో గత ఉపాధి హామీ పథకంతో పోలిస్తే వేతనాలు 15 శాతానికి పైగా పెరిగాయి. అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల్లో పెంపు మూడు శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం.2026–27 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద వేతనాలను కేంద్ర ప్రభుత్వం సవరించలేదు. కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా వేతనాల ప్రకటనను వాయిదా వేసింది. ఇప్పుడు కొత్త చట్టం అమల్లోకి రావడంతో తాజా వేతనాలను ప్రకటించింది. గతంలో చివరిసారిగా 2025 మార్చి 27న ఉపాధి కూలి రేట్లను కేంద్రం సవరించింది.

# రెండో విడత...

(మొదటి పేజీ తరువాయి)

సరిగ్గా మరుసటి రోజైన బుధవారం నాటికి మూడు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూడా నిధులు విడుదల చేసి వారి ముఖాల్లో ఆనందం నింపింది.హైదరాబాద్ కేంద్రంగా బుధవారం జూలై 1న విడుదలైన ప్రభుత్వ సమాచారం ప్రకారం.. ఈ రెండో విడత రైతు భరోసా పంపిణీ ప్రక్రియ అత్యంత వేగంగా సాగింది. 2 ఎకరాల నుంచి 3 ఎకరాల వరకు సాగు భూమి కలిగి ఉండి, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులు చేరిపోయాయి. ఈ విడత ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.68 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందింది. ఎలాంటి దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏకంగా రూ.1,590.02 కోట్ల భారీ మొత్తాన్ని ఒకేసారి రైతుల ఖాతాల్లోకి జమ చేసింది.రైతు భరోసా పథకం రెండో విడత నిధుల జమ విజయవంతంగా పూర్తయినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా వెల్లడించారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విడతలో లబ్ధి పొందిన 10.68 లక్షల మంది రైతులకు చెందిన సుమారు 26.50 లక్షల ఎకరాల సాగు భూమిని లెక్కలోకి తీసుకుని, ఎకరాల ప్రాతిపదికన ఈ పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం వారి చేతుల్లో పెట్టిందని మంత్రి స్పష్టం చేశారు. రెండో విడత పంపిణీ కంటే ముందే.. మంగళవారం తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అత్యంత చిన్నకారు రైతులకు రేవంత్ సర్కార్ అండగా నిలిచింది. రెండు ఎకరాల వరకు మాత్రమే సాగు భూమి ఉండి, ఆర్థికంగా ఇబ్బందులు పడే 44.27 లక్షల మంది రైతులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. ఆ మొదటి విడతలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న రైతులకు మేలు చేస్తూ ఏకంగా రూ.2,482.02 కోట్ల నిధులను వారి అకౌంట్లలో వేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది.తొలి విడత మరియు బుధవారం నాటి రెండో విడత నిధుల విడుదలను కలిపి చూస్తే తెలంగాణ ప్రభుత్వం కేవలం రెండు రోజుల్లోనే రికార్డు స్థాయిలో నిధుల పంపిణీ చేపట్టింది. ఈ రెండు విడతల ద్వారా రాష్ట్రంలోని మొత్తం 54.96 లక్షల మంది అన్నదాతలకు రైతు భరోసా సాయం అందినట్లయింది. వీరిందరి సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఖజానా నుంచి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా విడుదల చేసిందని వ్యవసాయ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణవ్యాప్తంగా సాగు పనులు ఊపందుకున్నాయి. విత్తనాలు కొనడానికి, ఎరువులు తెచ్చుకోవడానికి, పొలాలు దున్నడానికి రైతులకు తక్షణమే చేతిలో డబ్బులు అవసరమైన సమయం ఇది. ఇలాంటి కీలక తరుణంలోనే రేవంత్ సర్కార్ సరిగ్గా సమయానికి రైతు భరోసా డబ్బులను బ్యాంక్ అకౌంట్లలో జమ చేయడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ పెట్టుబడి సాయం నేరుగా చేతికి అందడంతో వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లే తిప్పలు తప్పాయని అన్నదాతలు సంతోషపడుతున్నారు.ఒకేసారి రాష్ట్రంలోని రైతులందరికీ ఒకే రోజు నిధులు విడుదల చేస్తే బ్యాంకింగ్ వ్యవస్థపై ఒత్తిడి పడి, సర్వర్లు నిలిచిపోవడం లేదా సాంకేతిక ఇబ్బందుల వల్ల సామాన్య రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని ప్రభుత్వం ముందుగానే ఊహించింది. అందువల్లనే రైతులకు ఎలాంటి తికమక లేకుండా, నిధుల పంపిణీ సులభంగా సాగేందుకు భూమి విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా ఈ సాయాన్ని విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. ఈ ప్రణాళిక వల్ల నిధుల బదిలీ ప్రక్రియ ఎక్కడా ఆగకుండా సజావుగా సాగుతోందన్నారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల మేరకు పెట్టుబడి సాయం అందించి తీరుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఇప్పటికే రెండు, మూడు ఎకరాల లోపు ఉన్న మెజారిటీ రైతుల ప్రక్రియ ముగిసిందని, ఇంకా మిగిలి ఉన్న మిగతా ఎకరాల రైతులకు కూడా ఇదే విధంగా దశలవారీగా, అత్యంత పారదర్శకంగా రైతు భరోసా నిధులు అకౌంట్లలో జమ చేసే పనులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# వాష్‌రూమ్‌లో దాచి.. తర్వాత బయటకు అయోధ్య విరాళాల చోరీలో సంచలన విషయాలు

- చోరీ సొమ్ముతో ఇల్లు, స్థలం కొనుగోలు చేసినట్లు అంగీకారం
- నిందితుల ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసుల ఆరా
- ముఠా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో కొనసాగుతున్న దర్యాప్తు

**అయోధ్య వెలుతురు జూలై 01:**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అయోధ్య రామాలయ విరాళాల అపహరణ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారిని విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆలయంలోని విరాళాల లెక్కింపు వ్యవస్థలో ఉన్న లోపాలను ఆసరాగా చేసుకుని నిందితులు చాలా కాలంగా చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో గుర్తించారు.కోర్టు అనుమతితో ప్రధాన నిందితుల్లో ఒకడైన అవినాష్ శుక్లాను పోలీసులు రెండు గంటలపాటు ప్రశ్నించారు. విచారణలో అతడు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. విరాళాల లెక్కింపు గదికి సంబంధించిన తాళాలను మరో నిందితుడు టిన్నూ యాదవ్ సంపాదించాడని, అనంతరం ఎవరూ లేని సమయంలో గదిలోని నగదును అపహరించినట్లు అతడు అంగీకరించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.దర్యాప్తులో మరో కీలక అంశం కూడా వెలుగులోకి వచ్చింది. ఆలయ ప్రాంగణంలో ఎక్కడెక్కడ నిఘా కెమెరాలు ఉన్నాయో, వాటిని ఎప్పుడు, ఎవరు పరిశీలిస్తారో నిందితులకు పూర్తిగా తెలుసని అధికారులు గుర్తించారు. ఈ సమాచారాన్ని అనుకూలంగా మలుచుకున్న వారు కెమెరాలకు చిక్కకుండా దొంగిలించిన నగదును ముందుగా ఆలయ ప్రాంగణంలోని వాష్‌రూమ్‌ల్లో దాచేవారని, తర్వాత అనుమానం రాకుండా సమయం చూసుకుని బయటకు తరలించేవారని విచారణలో తేలినట్లు తెలుస్తోంది.శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులతో తమకు సాన్నిహిత్యం ఉండటంతో ఎవరూ తమపై అనుమానం వ్యక్తం చేయలేదని అవినాష్ శుక్లా విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ పరిచయాన్ని అడ్డంగా పెట్టుకుని చాలా కాలంగా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.చోరీ చేసిన నగదుతో తాను ఇల్లు, స్థలం కొనుగోలు చేసినట్లు కూడా అవినాష్ శుక్లా అంగీకరించినట్లు తెలుస్తోంది. దీంతో అతడి ఆర్థిక లావాదేవీలతో పాటు ఇతర నిందితుల ఆస్తులపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్ము మరెక్కడికైనా మళ్లించారా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.అంతేకాకుండా ఈ చోరీలు చాలా కాలంగా సాగుతున్నప్పటికీ ఎవరికీ అనుమానం రాకుండా ఎలా నిర్వహించగలిగారు, నిందితులకు ఆలయ వ్యవస్థలోని ఇతరుల నుంచి సహకారం లభించిందా, ఈ వ్యవహారం వెనుక మరెవరైనా ఉన్నారా అనే అంశాలపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా నిందితులు పలుమార్లు ట్రస్టీ అనిల్ మిశ్రా పేరును ప్రస్తావించినట్లు సమాచారం. ఈ కేసు వెలుగులోకి వచ్చిన అనంతరం ఆయన ట్రస్టు సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# సింధూ జలాల ఒప్పందంపై...

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు చట్టబద్ధంగా కేటాయించిన నదీ జలాలను నిలిపివేయడానికి లేదా వాటి సహజ ప్రవాహాన్ని అడ్డుకోవడానికి భారతదేశం ఎలాంటి ప్రయత్నాలు చేసినా, అది తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందంటూ భిలావల్ భుట్టో పిచ్చి ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం అనేది కేవలం రెండు దేశాల మధ్య నీటి పంపిణీకి సంబంధించిన సాధారణ పత్రం మాత్రమే కాదని, ఇది యావత్ దక్షిణాసియా ప్రాంతంలో శాంతి, పరస్పర సహకారం మరియు స్థిరత్వానికి ఒక పెద్ద ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.సదస్సులో భిలావల్ భుట్టో మాట్లాడుతూ.. "పాకిస్థాన్ అంత తేలికగా సింధూ జలాలను వదులుకుంటుందని ఎవరైనా భావిస్తే, వారికి మా దేశ భౌగోళిక స్థితి గురించి, పంజాబ్, బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతాల ప్రజల పట్టుదల గురించి ఏమీ తెలియదని అర్థం. వేల సంవత్సరాలుగా ఈ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల చరిత్ర వారికి తెలియదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం లేదా వేరొక దేశాన్ని లొంగదీసుకునే ఒత్తిడి సాధనంగా ఉపయోగించకూడదు. సింధూ నది అనేది భారతదేశం తన చేతుల్లో ఉంచుకుని మమ్మల్ని బెదిరించే ఆయుధం కాదు. అది పాకిస్థాన్ దేశ ప్రజల జీవనాధారం. ఆ జీవనాధారాన్ని ఉరితాళ్లుగా మార్చాలని చూస్తే, దానిని మా మనుగడకు ముప్పుగా భావించి తిప్పికొడతాం. ఈ కఠిన సందేశాన్ని పాకిస్థాన్ భయంతో కాకుండా, రాబోయే ప్రమాదం ఎంతో తెలిసిన ప్రజల స్పష్టతతో ప్రపంచానికి చాటి చెబుతుంది" అని వ్యాఖ్యానించారు.భారతదేశం ఈ నిర్ణయాన్ని అకస్మాత్తుగా ఏమీ తీసుకోలేదు. గత ఏడాది 2025లో జమ్ముకశ్మీర్ ప్రాంతంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దారుణమైన ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించిన భారత ప్రభుత్వం, దేశ సరిహద్దు రక్షణ మరియు జాతీయ భద్రతా అంశాలను దృష్టిలో ఉంచుకుని కఠిన నిర్ణయం తీసుకుంది. ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తూ, శాంతి చర్చలకు తూట్లు పొడుస్తున్న పాకిస్థాన్‌తో ఇకపై పాత పద్ధతుల్లో సాగలేమని స్పష్టం చేస్తూ, సింధూ జలాల ఒప్పందంలో తన భాగస్వామ్యాన్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దేశ ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యమని భారత్ తేల్చి చెప్పింది.భారత్ తీసుకున్న ఈ వ్యూహాత్మక చర్యపై పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా స్పందించారు. సింధూ జలాల ఒప్పందం అనేది అంతర్జాతీయ చట్టాల పరిధిలో ఉందని, అది ఇప్పటికీ పూర్తిగా అమల్లోనే ఉందని ఆయన వాదించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేసే లేదా నిలిపివేసే చట్టపరమైన అధికారం ఏ ఒక్క దేశానికి కూడా లేదని ఇషాక్ దార్ వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల మధ్య ఉండే నీటి వనరులను ఒక అంతర్జాతీయ ఆయుధంగా మార్చడం అనేది ఐక్యరాజ్యసమితి మరియు ఇతర అంతర్జాతీయ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.భారత్ తన భాగస్వామ్యాన్ని నిలిపివేసినప్పటి నుంచి ఇరు దేశాల సరిహద్దుల్లోనూ, దౌత్యపరంగానూ ఉద్రిక్తతలు అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో పాకిస్థాన్ తప్పును కప్పిపుచ్చుకుంటూ, భారత దేశానిదే తప్పు అన్నట్లుగా అంతర్జాతీయ సమాజం ముందు మొసలి కన్నీరు కారుస్తోంది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా ఏకపక్ష చర్య అని, ఇది అంతర్జాతీయ చట్టాల నిబంధనలను ఉల్లంఘించడమేనని పాక్ నాయకులు వాదిస్తున్నారు. ఎలాగైనా ఈ ఒప్పందాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని, నీటిని నిలిపివేయకుండా పరస్పర చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకుందామని పాక్ పాలకులు ఇప్పుడు భారత్‌ను వేడుకునే పరిస్థితికి వచ్చారు.నిజానికి, భారతదేశం మరియు పాకిస్థాన్ దేశాల మధ్య 1960వ సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు ముఖ్య మధ్యవర్తిత్వంలో ఈ సింధూ జలాల ఒప్పందం కుదిరింది. ఈ చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం, సింధూ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఆరు ప్రధాన నదుల నీటిని ఏ దేశం ఎంతెంత పరిమాణంలో ఉపయోగించుకోవాలి, ఇరు దేశాలకున్న హక్కులు మరియు బాధ్యతలు ఏమిటనే విషయాలను స్పష్టంగా లిఖించారు. గత 65 ఏళ్ల కాలంలో భారత్, పాక్ మధ్య ఎన్నో భీకరమైన యుద్ధాలు జరిగాయి, మరెన్నో తీవ్రమైన సరిహద్దు ఉద్రిక్త పరిస్థితులు ఎదురయ్యాయి. అయినప్పటికీ ఈ ఒప్పందం ఎప్పుడూ ఆగకుండా నిరంతరాయంగా కొనసాగుతూనే వచ్చింది. కానీ ప్రస్తుత ఉగ్రవాద పరిస్థితుల నేపథ్యంలో భారత్ దీనిపై గట్టి పట్టుబట్టింది.పాకిస్థాన్ అగ్రనేతలు చేస్తున్న ఈ ఆరోపణలు, హెచ్చరికలపై భారతదేశం నుంచి ఎలాంటి అధికారిక మరియు తక్షణ స్పందన వెలువడలేదు. భారత్ ప్రస్తుతానికి వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తోంది. అయితే, దేశ జాతీయ భద్రత, భారతదేశ సార్వభౌమత్వం మరియు దేశ ప్రజల ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలని భారత ప్రభుత్వం గతంలోనే అనేకసార్లు స్పష్టం చేసింది. వాటి ఆధారంగానే తమ తదుపరి అంతర్జాతీయ నిర్ణయాలు మరియు చర్యలు ఉంటాయని భారత్ తేల్చి చెప్పింది. దీంతో, సింధూ జలాల ఒప్పందం అంశం ఇప్పుడు మరోసారి అంతర్జాతీయ వేదికలపై భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య ఒక ప్రధాన మరియు అత్యంత ఉత్కంఠభరిత చర్చాంశంగా మారింది.

# తెలంగాణకు బీజేపీ చేసిన మేలు ఏమిటి?

- విభజన హామీల అమలుపై కేంద్రం మౌనం వీడాలని డిమాండ్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని సూచన
- తెలంగాణపై వివక్ష చూపుతున్నారని కేంద్రంపై మండిపాటు
- స్థానిక సంస్థల్లో బీజేపీ బలం ఎంతో ప్రజలే చూశారన్న మంత్రి

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

కేంద్రంలో పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణకు చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్రానికి కేంద్రం చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిధులు, అమలు చేసిన హామీలను వివరించి ప్రజల మద్దతు కోరాలని సూచించారు.పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణపై వివక్ష చూపుతూ రాష్ట్రానికి అన్యాయం చేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరమని పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం చేసిన కృషిని చెప్పకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల అమలుపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన హక్కులు, నిధులు, సంస్థల విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను గతంలో అనేకసార్లు అవహేళన చేసిన పార్టీ ఇప్పుడు రాష్ట్ర ప్రజల మద్దతు కోరడం విడ్డూరంగా ఉందన్నారు.తెలంగాణలో బీజేపీకి ఉన్న ప్రజాబలం ఏమిటో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే చెబుతున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల్లో ఎంతమంది కార్పొరేటర్లు, సర్పంచులను గెలిపించుకున్నారో లెక్కలు చూసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీల విజయంలో భారత్ రాష్ట్ర సమితి పరోక్ష సహకారం ఉందని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాజకీయ పరిస్థితుల కారణంగా బీఆర్ఎస్ బీజేపీకి ప్రయోజనం చేకూర్చిందని,




అందువల్లే ఆ పార్టీ విజయాలు సాధించగలిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం, రాష్ట్ర హక్కుల పరిరక్షణపై కేంద్రం దృష్టి సారించాలని మంత్రి కోరారు. రాజకీయ నాయకులు తమ హోదాకు తగ్గట్టుగా మాట్లాడాలని, ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయొద్దని బీజేపీ నాయకత్వానికి హితవు పలికారు.

# ప్రజలకు అప్పులు కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు... కేటీఆర్, ఇదేనా మీ పదేండ్ల బీఆర్ఎస్ పాలన..? - మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

- BRS ను FRS (ఫాంహౌస్ రాష్ట్ర సమితి)గా మార్చుకునే సమయం ఆసన్నమైంది- X లో మంత్రి ఇందిరమ్మ ఇండ్ల శీనన్న

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం పడగా, కేసీఆర్ కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు పెరిగాయి. ఇది ఎలా సాధ్యమైంది డ్రామారావు గారు ..?అన్నింటిలో విఫలమై, తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న అవినీతి డబ్బుతో TRSను BRSగా మార్చిన మిమ్మల్ని ప్రజలు రాజకీయంగా బొంద పెట్టారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తూ, ఫాంహౌస్‌కే పరిమితమైన మీ నాయకుడి తీరు చూస్తుంటే, BRSను FRS (ఫాంహౌస్ రాష్ట్ర సమితి)గా మార్చుకునే సమయం ఆసన్నమైందని యావత్ తెలంగాణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.చెల్లి–బావ ఫోన్లను ట్యాప్ చేసిన వ్యక్తులు సభ్యత, సంస్కృతి గురించి మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.వచ్చే ఎన్నికల్లో ఫాంహౌస్ పార్టీకి, గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు కట్టిన పార్టీకి మధ్య జరిగే పోటీలో మరోసారి కారు తుక్కు తుక్కు కావడం ఖాయం. ఇది ప్రజల నిర్ణయం..!



# ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలోనూ ఏజెన్సీ...

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో సాధారణ నియోజకవర్గాలతో పోల్చితే ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ నియోజకవర్గాలకు ప్రత్యేకంగా 1,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం పట్ల ఆదివాసీ గిరిజన ప్రజల తరపున మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వేలాది గిరిజన కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కీలక అడుగుగా నిలిచిందన్నారు.అయితే, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికీ అధిక సంఖ్యలో ఆదివాసీ కుటుంబాలు పూరి గుడిసెలు, తాత్కాలిక నివాసాల్లోనే జీవనం సాగిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటు, మౌలిక సదుపాయాల కొరత కారణంగా శాశ్వత గృహాలను నిర్మించుకోలేని పరిస్థితి నెలకొన్నందున రెండో విడతలో కూడా ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు.ఆదివాసీ గిరిజన కుటుంబాల గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రెండో విడతలో ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలకు సాధారణ ప్రాంతాల కంటే అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసీ గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక చొరవకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రెండో విడతలో అదనపు ఇందిరమ్మ



ఇళ్ల మంజూరు అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి గారి కట్టుబాటు చారిత్రాత్మకం – రైతుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు

- రైతు భరోసా నిధుల విడుదల రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా – డా. రేఖ బోయలపల్లి

హైదరాబాద్ వెలుతురు జూలై 01:
తెలంగాణ రైతాంగం సంక్షేమాన్ని ప్రభుత్వ పాలనలో అత్యున్నత ప్రాధాన్యతగా నిలిపిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రైతుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రూ.2,482 కోట్ల రైతు భరోసా నిధులను నేరుగా జమ చేయడం రైతు సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఇప్పటికే 41.37 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందించడం, సకాలంలో నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదేనని కొనియాడారు.

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తూ రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ విధానంలో కేంద్రబిందువుగా మార్చిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి గారని ఆమె అన్నారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకుని, ప్రతి ఎకరాకు, ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తున్న ఈ ప్రభుత్వం నిజమైన రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా తీర్చిదిద్దేందుకు రైతు భరోసా, రుణమాఫీ, సాగునీటి సౌకర్యాల కల్పన, మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం వంటి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ తెలంగాణ రైతాంగానికి కొత్త ఆశలను నింపుతున్నారని ఆమె అభినందించారు.

రైతు చెమటకు విలువనిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న ప్రతి నిర్ణయం తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగం పట్ల అపారమైన ప్రేమ, అంకితభావంతో పనిచేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రైతు సంక్షేమం కోసం మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. డా. రేఖ బోయలపల్లి వైస్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్



డా. రేఖ బోయలపల్లి వైస్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

# యూరియా యాప్ ద్వారా వెలుగులోకి వచ్చిన సిద్దిపేట యూరియా బస్తాల అక్రమాలు

హైదరాబాద్, వెలుతురు జూలై 1:
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ (యూరియా యాప్) ద్వారా ఎరువుల పంపిణీలో జరుగుతున్న అక్రమాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం సాధ్యమైందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత & జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల లావాదేవీలన్నీ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నమోదవుతున్నందున తప్పుడు ఎంట్రీలు, కల్పిత బిల్లులు, అక్రమ నిల్వలు, యూరియా మళ్లింపులను సులభంగా గుర్తించడం సాధ్యమైందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో 6000 యూరియా బస్తాలు మాయమైనట్టు యాప్ ద్వారా గుర్తించి, ఇద్దరు హోల్ సేల్ డీలర్లు మరియు ఒక రిటైలర్ లైసెన్స్‌ను వ్యవసాయ శాఖ రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వ్యవసాయశాఖ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం వలన ప్రభుత్వం అక్రమాలపై అనుసరిస్తున్న కఠిన వైఖరికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో, ఒక సొసైటీ పరిధిలో ఎరువుల సరఫరాలో జరిగిన అక్రమాలను గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా యూరియా అక్రమాలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం రాజీపడదని, ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం యూరియా యాప్‌ను సమర్థ



వంతంగా అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. రియా పంపిణీని పూర్తిగా ఫర్టిలైజర్ యాప్ ద్వారా నిర్వహించడం వల్ల అక్రమదారులకు అన్ని మార్గాలు మూసుకుపోయాయని మంత్రి తెలిపారు. రైతులకు సక్రమంగా అందాల్సిన యూరియాను ఎవరైనా అక్రమంగా పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో యాప్ వ్యవస్థ లేకపోవడం వల్ల అసలైన రైతులకు చేరాల్సిన యూరియాను కొందరు అక్రమంగా ప్రైవేట్ సంస్థలకు విక్రయించి రైతులను మోసం చేసే పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు అలాంటి అవకాశాలకు పూర్తిగా అడ్డుకట్ట పడిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 3.64 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సరఫరా ప్రణాళిక ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 5.62 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తెప్పించగలిగామని చెప్పారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చి, రాష్ట్రానికి అవసరమైన యూరియాను సకాలంలో అందుబాటులోకి తీసుకురాగలిగామని పేర్కొన్నారు. ఇదంతా రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.యూరియా యాప్‌పై కొందరు అనవసర విమర్శలు చేస్తున్నప్పటికీ, రైతులు రోజురోజుకూ అధిక సంఖ్యలో యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు
చేయడం ఈ యాప్ పై వారికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు యూరియా యాప్ ద్వారా 52.30 లక్షల బస్తాల యూరియాను రైతులు బుక్ చేసుకోగా,
అందులో 46.03 లక్షల బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 79.29 లక్షల బస్తాల యూరియా అందుబాటులో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.రైతులకు అందాల్సిన సబ్సిడీ ఎరువులను దుర్వినియోగం చేయడానికి లేదా అక్రమాలకు పాల్పడేందుకు ఎవరికీ అవకాశం ఇవ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎరువుల సరఫరా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణను కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు.రైతుల హక్కులను కాపాడడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు.

# ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి గుడ్ న్యూస్

- ఫస్ట్ తారీఖున జీతాల జమ
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ వెలుతురు జూలై 01:
ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి ఈ నెల మొదటి తేదీనే జీతాలు విడుదలయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ బుధవారం ఉద్యోగుల జీతాలను విడుదల చేసింది. జీతాల చెల్లింపులో ఆలస్యం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హానరేరియం ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి కూడా జీతాలు ఆలస్యం లేకుండా అందాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.సీఎం ఆదేశాల అమలులో భాగంగా ఆర్థిక శాఖ ఇటీవల అన్ని శాఖలు,



విభాగాలకు సర్క్యులర్ జారీ చేసింది. జీతాల బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆడిట్, ఆథరైజేషన్‌లో జాప్యం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రతి నెల 25వ తేదీలోగా జీతాలు, రెమ్యునరేషన్ బిల్లులను ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్, అకౌంట్స్ విభాగాలకు సమర్పించాలని ఆదేశించింది. నెల చివరి పని దినానికల్లా పరిశీలన, ఆడిట్, ఆథరైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ఈ అదేశాల అమలు.. జీతాల చెల్లింపుల వివరాలపై ముఖ్యమంత్రి బుధవారం ఆర్థిక శాఖ అధికారులను ఆరా తీశారు. ఈ నెల బిల్లులు అందిన అన్ని విభాగాల ఉద్యోగులకు బుధవారం జీతాలు జమ చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

# కాంగ్రెస్ మంత్రుల మధ్య సఖ్యత లేదు: బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- ముఖ్యమంత్రి అయిన తర్వాత అగ్రనేత రెండుసార్లే తెలంగాణకు వచ్చారని వ్యాఖ్య
- ప్రజా సమస్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్లక్ష్యమని విమర్శ
- ముఖ్యమంత్రి సభలకు ప్రజల నుంచి ఆశించిన స్పందన లేదన్న ఏలేటి
- ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందని ఆరోపణ
- బీజేపీని విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్‌కు లేదని వ్యాఖ్య

హైదరాబాద్ వెలుతురు జూలై 01:
కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం, సఖ్యత




కనిపించడం లేదని ఆరోపించారు. ఒక మంత్రి మాట్లాడిన విషయాన్ని మరో మంత్రి ఖండించే పరిస్థితి నెలకొనడం ప్రభుత్వంలోని అంతర్గత విభేదాలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన కాంగ్రెస్ నాయకత్వం ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని ఆయన విమర్శించారు. ఇతరులపై ఢిల్లీకి మూటలు మోస్తున్నారని ఆరోపణలు చేసే కాంగ్రెస్ నాయకులే ఆ పని చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత తెలంగాణకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రచారానికే కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభలకు ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడంతో సభలకు జనసమీకరణ కూడా కష్టంగా మారిందని అన్నారు.భారతీయ జనతా పార్టీపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా బీజేపీని విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్‌కు లేదని ఆయన ఆరోపించారు.అవసరమైతే దీనిని ఇంకా పదునైన రాజకీయ పత్రికా శైలిలో, మీకు నచ్చే వెబ్ హెడ్‌లైన్ శైలికి అనుగుణంగా కూడా మార్చగలను.



# మాటల హోరులో... మౌన రాగం!

మనం జీవిస్తున్న ఈ ఆధునిక యుగం కేవలం టెక్నాలజీ యుగమే కాదు. అంతకంటే ఎక్కువగా మాటల యుగం! ఉదయం కళ్లు తెరవకముందే మొబైల్ నోటిఫికేషన్ల టింగ్ టింగ్ శబ్దాలు, టీవీ స్క్రీన్లపై బ్రేకింగ్ న్యూస్ హోరు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అంతులేని అభిప్రాయాల వరద ఇలా ప్రతిరోజూ మనల్ని చుట్టుముడుతూనే ఉన్నాయి. ఈ నిరంతర కోలాహలం మధ్య ఆధునిక మనిషి ఒక్క క్షణం కూడా మౌనంగా ఉండలేని ఒక విచిత్రమైన మానసిక స్థితికి చేరుకున్నాడు. మాట్లాడటమే జ్ఞానానికి అసలైన కొలమానమని, వాక్చాతుర్యమే తెలివితేటలకు అంతిమ గుర్తింపని భావించే నేటి పోటీ సమాజంలో, అసలు మౌనం మనిషిని మార్చగలదా? అనే సరికొత్త ప్రశ్న వేయడం ఎవరికైనా కొంచెం వింతగా, మరికొంత ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ, కాస్త నిదానించి లోతుగా ఆలోచిస్తే మౌనం అనేది కేవలం నోరు మూసుకోవడం లేదా మాటలు లేకపోవడం మాత్రమే కాదు, అది అంతరంగంలో ప్రవహించే అత్యంత శక్తివంతమైన ఒక నిశ్శబ్ద భాష అని మనకు సులభంగా అర్థమవుతుంది.సాధారణంగా మన సమాజంలో మౌనాన్ని ఒక రకమైన శూన్యతతో, నిష్క్రియతతో లేదా చేతకానితనంతో ముడిపెడుతుంటారు. ఎవరైనా ఒక సభలోనో లేదా చర్చల్లోనో మౌనంగా ఉంటే పాపం, వారికి ఏమీ చెప్పడానికి లేదేమో లేదా విషయంపై అవగాహన కొరవడిందేమో అని చాలా తేలికగా అంచనా వేస్తుంటారు. కానీ వాస్తవ ప్రపంచంలో మౌనం అనేది అత్యంత చురుకైన, క్రియాశీలకమైన ఒక అద్భుత మానసిక స్థితి. మనసు లోపల నిరంతరం జరిగే ఆలోచనల మథనానికి, బుద్ధికి లభించే స్పష్టతకు, అదుపు తప్పుతున్న భావోద్వేగాల నియంత్రణకు మౌనమే ఒక చక్కని రాజమార్గం. మాటలు అనేవి బయటి ప్రపంచానికి వ్యక్తమయ్యే భావాలైతే, మౌనం అనేది ఆ భావాలన్నీ లోపల అత్యంత అందంగా రూపుదిద్దుకునే ఒక అద్భుతమైన నేపథ్యం. మన పురాతన భారతీయ తత్వశాస్త్రంలో మౌనానికి అత్యున్నతమైన ప్రాముఖ్యత, పవిత్రమైన స్థానం ఇవ్వబడింది. పూర్వం ఋషులు, యోగులు తమ జీవితకాలంలో కఠినమైన మౌనవ్రతాన్ని పాటించేవారు. ఇది కేవలం బాహ్యంగా మాట్లాడకపోవడం కాదు, తమ ఇంద్రియాలన్నింటినీ అంతర్ముఖం చేసి , ఆత్మశోధన చేసుకునే ఒక దివ్యమైన సాధన. అందుకే మౌనం సర్వార్థ సాధనం అనే ఒక గొప్ప సామెత మన



సంస్కృతిలో ఊరకనే పుట్టలేదు. ప్రపంచంలోని ప్రతి మతం, ప్రతి ఆధ్యాత్మిక సంప్రదాయం కూడా ఏదో ఒక రూపంలో మౌనం యొక్క గొప్పతనాన్ని కీర్తించాయి.

మనిషి ఈ బాహ్య ప్రపంచంలో ఎంత ఎదిగినా, తనను తాను పూర్తిగా తెలుసుకోవాలంటే మాత్రం కచ్చితంగా మౌనం శరణు వేడాల్సిందే. రోజంతా ఇతరుల మాటలతో, ఆఫీసు పనుల ఒత్తిడితో, ఇతరుల విమర్శలు మరియు అభిప్రాయాలతో నిండిపోయే మనసుకు, తనను తాను అద్దంలో చూసుకునే తీరిక ఎప్పుడూ దొరకదు. కానీ ఎప్పుడైతే మనం కొద్దిసేపు ప్రశాంతంగా, మౌనంగా కూర్చుంటామో, అప్పుడు బయటి శబ్దాల కోలాహలమంతా క్రమంగా తగ్గిపోయి, మన లోపలి అంతరాత్మ గొంతు మనకు స్పష్టంగా వినిపించడం మొదలవుతుంది. అప్పుడే మనిషికి తన తప్పులేమిటో, తన బలహీనతలేమిటో, తన నిజమైన ఆశయాలు మరియు కోరికలేమిటో స్పష్టంగా బొమ్మ కట్టినట్లు కనిపిస్తాయి. ఈ ఆత్మపరిశీలన ప్రక్రియే మనిషిని ఉన్నతుడిగా మార్చే మొట్టమొదటి మెట్టు. ఎందుకంటే ఏ మనిషి జీవితంలోనైనా మార్పు అనేది బయటి శక్తుల వల్ల రాదు, అది ఎల్లప్పుడూ లోపలి నుండే అంకురిస్తుంది. తీవ్రమైన కోపంలో ఉన్నప్పుడు మాట్లాడితే ఆ మాటలు ఎదుటివారి మనసును తీవ్రంగా గాయపరుస్తాయి, కానీ అదే కోపాన్ని మౌనంగా అనుభవించి, దాని మూల కారణాన్ని అర్థం చేసుకుంటే, ఆ కోపమే క్రమంగా గొప్ప జ్ఞానంగా రూపాంతరం చెందుతుంది. దుఃఖంలో ఉన్నప్పుడు మౌనం ఒక దివ్యౌషధంలా ఓదార్పునిస్తే, అమితమైన ఆనందంలో ఉన్నప్పుడు లభించే మౌనం ఆ మధుర క్షణాన్ని మరింత గాఢంగా, మనోహరంగా అనుభవించేలా చేస్తుంది.కేవలం వ్యక్తిగత జీవితంలోనే కాదు, మనుషుల మధ్య ఉండే సంబంధ బాంధవ్యాలలో కూడా మౌనానికి ఒక విలక్షణమైన, ప్రత్యేకమైన స్థానం ఉంది. కొన్నిసార్లు వేల మాటలు కలిసి చెప్పలేని ఒక అద్భుతమైన భావాన్ని, కేవలం ఒక చిన్న మౌనమైన చూపు చాలా స్పష్టంగా వ్యక్తపరుస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు చేసిన తప్పులను చూసి ఏమీ అనకుండా మౌనంగా ఉన్నప్పుడు, ఆ మౌనంలో వ్యక్తమయ్యే నిరాశ, బాధ వారు తిట్టే తిట్ల కంటే ఎక్కువగా పిల్లల హృదయాన్ని బలంగా తాకుతుంది. అలాగే ప్రాణస్నేహితులు కష్టకాలంలో ఉన్నప్పుడు, వారికి ఎలాంటి ఉపదేశాలు లేదా ఓదార్పు మాటలు చెప్పకుండా, కేవలం వారి పక్కన నిశ్శబ్దంగా కూర్చోవడమే వారికి కొండంత అండను, కొండంత ధైర్యాన్ని ఇస్తుంది. అయితే, ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన హెచ్చరికను కూడా మనం గుర్తుంచుకోవాలి. సమాజంలో అన్ని రకాల మౌనాలు మంచివి కావు, మార్పును తీసుకురావు. కొన్ని మౌనాలు భయం నుండి, నిర్లక్ష్యం నుండి, లేదా తమ బాధ్యతల నుండి పూర్తిగా తప్పించుకోవడం వల్ల పుడతాయి. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని కళ్లారా చూస్తూ కూడా మౌనంగా ఉండటం, ఎదుట జరుగుతున్న తప్పును ఎదిరించి ప్రశ్నించకుండా మౌనం వహించడం అనేది మార్పుకు దోహదపడే ఉత్తమమైన మౌనం అనిపించుకోదు. అది కేవలం పలాయనవాదం లేదా పిరికితనం మాత్రమే అవుతుంది. కాబట్టి మనం మౌనాన్ని స్పష్టంగా రెండు రకాలుగా విభజించి చూడాలి. మొదటిది సాధికారికమైన, ఆత్మశోధనకు మరియు వ్యక్తిత్వ వికాసానికి దారితీసే సృజనాత్మక మౌనం. ఇక రెండోది భయం, ఉదాసీనత లేదా స్వార్థం వల్ల ఆవరించే నిష్క్రియ మౌనం. మనం ఎల్లప్పుడూ మొదటి రకమైన మౌనాన్నే అలవర్చుకోవాలి.నేటి వేగవంతమైన డిజిటల్ లైఫ్‌స్టైల్‌లో మనిషి నిరంతరం ఇంటర్నెట్, గ్యాడ్జెట్స్‌తో అనుసంధానమై జీవిస్తున్నాడు. ఈ నిరంతర బాహ్య సంధానం వల్ల మనసుకు అసలైన విశ్రాంతి కరువైపోతోంది. ప్రస్తుత కాలంలో అంతర్జాతీయ మానసిక ఆరోగ్య నిపుణులు, సైకాలజిస్టులు కూడా ధ్యానం మరియు మౌన సాధన అనేవి మనిషి యొక్క మానసిక స్థిరత్వానికి, ప్రశాంతతకు ఎంతగానో దోహదపడతాయని గట్టిగా చెబుతున్నారు.

ప్రతిరోజూ మన బిజీ షెడ్యూల్‌లో కనీసం కొన్ని నిమిషాలైనా ఎలాంటి గ్యాడ్జెట్స్ లేకుండా మౌనంగా, ఏకాంతంగా గడపడం వల్ల మెదడుపై ఒత్తిడి తగ్గి, ఆలోచనలలో అద్భుతమైన స్పష్టత వస్తుందని ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు సైతం రుజువు చేస్తున్నాయి. జాతిపిత మహాత్మా గాంధీ వంటి ఎందరో మహనీయులు తమ జీవితంలో వారానికి ఒక రోజును పూర్తిగా మౌనవ్రతానికి కేటాయించేవారని మన చరిత్ర చెబుతోంది. దేశ భవిష్యత్తును మార్చే క్లిష్టమైన, నిర్ణయాత్మక సమయాల్లో ఆ మౌనమే వారికి అత్యంత స్పష్టమైన, సరైన మార్గదర్శకత్వాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు. ప్రపంచాన్ని ప్రభావితం చేసిన గొప్ప గొప్ప నిర్ణయాలు, సృజనాత్మకమైన ఆలోచనలు తరచుగా ప్రశాంతమైన మౌన గర్భం నుండే ఉద్భవిస్తాయి .చివరిగా ఒక పత్రికా విశ్లేషణగా చెప్పాలంటే, మౌనం అనేది మనిషిని నేరుగా బాహ్యంగా మార్చకపోవచ్చు, కానీ ఆ మార్పుకు అవసరమైన ఒక గొప్ప అంతర్గత వాతావరణాన్ని, పునాదిని కచ్చితంగా సృష్టిస్తుంది. మాటలతో మనం బాహ్య ప్రపంచాన్ని, సమాజాన్ని ప్రభావితం చేయవచ్చు లేదా మార్చవచ్చు. కానీ, కేవలం మౌనంతో మాత్రమే మనం మన లోపలి అనంతమైన అంతర్ప్రపంచాన్ని పూర్తిగా మార్చుకోగలం. లోపలి ప్రపంచంలో మార్పు రానంతవరకు, బయటి ప్రపంచంలో మనం సాధించే మార్పులు ఏవీ కూడా శాశ్వతం కావు. కోపాన్ని బలవంతంగా అణచుకోవడం కాదు, దానిని మౌనంగా పరిశీలించి అర్థం చేసుకోవడం,దుఃఖాన్ని గుండెల్లో దాచడం కాదు, దానిని మౌనంగా స్వీకరించి పరిణతి చెందడం,ఇదే నిజమైన అంతర్గత మార్పుకు అసలైన రాజమార్గం. కాబట్టి, ప్రియమైన పాఠకులారా తదుపరిసారి సమాజంలో ఎక్కడైనా మాట్లాడాలనే తొందర లేదా ఆరాటం మీకు కలిగినప్పుడు, ఒక్క క్షణం పాటు ఆగి, మౌనంగా ఉండటానికి ప్రయత్నించి చూడండి. ఆ నిశ్శబ్ద మౌనంలోనే మీకు మీ నిజమైన స్వరూపం, మీ అంతర్గత శక్తి సాక్షాత్కరిస్తాయి. ఎందుకంటే మాటలు బాహ్య ప్రపంచాన్ని నడిపిస్తే, మౌనం మనిషిని నడిపిస్తుంది లోపలి నుండి, అత్యంత నిశ్శబ్దంగా, కానీ నిరంతరాయంగా మరియు శాశ్వతంగా!



డా. సూర్యదేవర రామకృష్ణ ,
Moral Philosopher, 9490754169

# తెలంగాణ మాటను ఎగతాళి చేసిన చరిత్రకు 'ఇడుపు కాయితం' ఇచ్చిన గుణపాఠం..!

తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడేటప్పుడు ఇప్పటికీ చాలామంది చర్చను "నీళ్లు–నిధులు–నియామకాలు" అనే మూడు అంశాలకే పరిమితం చేస్తుంటారు. అవి ఉద్యమానికి ప్రధాన కారణాలే అయినప్పటికీ, తెలంగాణ పోరాటం అంతటినీ అవి మాత్రమే వివరిస్తాయని అనుకోవడం చరిత్రను అసంపూర్ణంగా చదవడమే అవుతుంది. తెలంగాణ ఉద్యమం భౌగోళిక హక్కుల కోసం సాగిన పోరాటం మాత్రమే కాదు; అది ఆత్మగౌరవం కోసం, సాంస్కృతిక స్వీయ గుర్తింపు కోసం, ముఖ్యంగా భాషా గౌరవం కోసం సాగిన దీర్ఘ సంగ్రామం కూడా. ఒక సమాజాన్ని రాజకీయంగా అణచివేయడం ఎంత ప్రమాదకరమో, దాని భాషను తక్కువ చేసి చూపడం కూడా అంతే ప్రమాదకరం. ఎందుకంటే ఒక జాతి తన భాషపై నమ్మకం కోల్పోయిన రోజే, తన చరిత్రపై, తన సంస్కృతిపై, చివరికి తన అస్తిత్వంపైనే అనుమానం మొదలవుతుంది.చరిత్రలో ఆధిపత్య రాజకీయాలు మొదట ఆక్రమించేది భూభాగాలను కాదు; మనుషుల మనసులను. ఆ పని చేయడానికి అత్యంత ప్రభావవంతమైన ఆయుధం భాష. ప్రజలు మాట్లాడే మాటను "అసభ్యం", "తప్పు", "మాండలికం", "యాస" అనే పేర్లతో అవమానించడం ద్వారా వారిలో న్యూనతాభావాన్ని నాటడం ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కనిపించిన ప్రక్రియ. తెలంగాణ కూడా అదే అనుభవాన్ని ఎదుర్కొంది. అందుకే "ఇడుపు కాయితం" అనే పదం చుట్టూ జరిగిన చర్చను కేవలం ఒక పద ప్రయోగంపై జరిగిన వివాదంగా చూడలేం. అది తెలంగాణ ప్రజల మాటకు, వారి అనుభవానికి, వారి చారిత్రక అస్తిత్వానికి ఇచ్చిన గౌరవం లేదా నిరాకరణ గురించి జరిగిన చర్చ.భాషను నిఘంటువులు సృష్టించవు. ప్రజలే భాషను సృష్టిస్తారు. నిఘంటువు చేసే పని ప్రజలు జీవనంలో ఉపయోగిస్తున్న పదాలను నమోదు చేయడం మాత్రమే. రైతు పొలంలో పుట్టిన పదం, కూలీ చెమటలో పెరిగిన పదం, తల్లి జోలపాటలో నిలిచిన పదం, అవ్వ సామెతలో తరాలుగా ప్రయాణించిన పదమే అసలైన భాష. "ఇడుపు కాయితం" కూడా అలాంటి జీవన పదమే. అప్పు, భూమి, గ్రామీణ ఆర్థిక సంబంధాలు, రైతు బతుకు——ఈ సమస్త అనుభవాల నుంచి పుట్టిన పదం అది. పుస్తకంలో ఉండకముందే ప్రజల జీవితంలో ఉంది. ప్రజల నోట బతికిన పదానికి పుస్తకాల్లో స్థానం లేదని చెప్పడం అంటే చరిత్రకే తలుపులు మూయడమే.అయితే ఈ పదం ఎందుకు వివాదమైంది? కారణం భాష కాదు,భాష వెనుక ఉన్న ప్రాంతీయ గుర్తింపు. ఒక ప్రాంత ప్రజలు శతాబ్దాలుగా ఉపయోగిస్తున్న పదాన్ని మరో ప్రాంతపు ప్రమాణాలతో కొలిచి "ఇది సరైనది కాదు" అని తీర్పు చెప్పడం భాషా చర్చ కాదు, అది సాంస్కృతిక ఆధిపత్యానికి ప్రతీక. ఇక్కడ సమస్య "ఇడుపు కాయితం" కాదు. సమస్య తెలంగాణ మాట. ఒక పదాన్ని కాదు, ఒక ప్రాంతాన్ని కొలిచే దృష్టి. ఒక భాషను కాదు, ఒక సమాజాన్ని తక్కువ చేసి చూసే భావజాలం.ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థలో ఏర్పడిన భాషా నిర్మాణాన్ని వెనక్కి తిరిగి పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. అధికారానికి దగ్గరగా ఉన్న భాషను "ప్రామాణిక తెలుగు"గా ప్రకటించారు. మిగతా భాషా రూపాలన్నింటినీ "యాసలు"గా వర్గీకరించారు. అధికార భాషే విద్యా భాషగా, మీడియా భాషగా, పరిపాలనా భాషగా, సాంస్కృతిక ప్రతిష్ఠకు చిహ్నంగా మారింది. ప్రజల జీవితంలో సహజంగా వినిపించే తెలంగాణ మాట మాత్రం గ్రామీణతకు, వెనుకబాటుతనానికి, హాస్యానికి ప్రతీకగా మిగిలిపోయింది. ఇది సహజ పరిణామం కాదు, అధికార సంబంధాల వల్ల ఏర్పడిన అసమానత.ఈ ప్రభావం అత్యంత తీవ్రంగా కనిపించిన రంగం విద్య. ఇంట్లో తల్లి మాట్లాడే భాషతో పాఠశాలకు వెళ్లిన తెలంగాణ చిన్నారికి, అక్కడ "అలా మాట్లాడకూడదు", "ఇది సరైన తెలుగు కాదు" అనే సవరణ ఎదురయ్యేది. ఒక చిన్నారి తన ఇంటి భాష తప్పు అని నేర్చుకోవడం అంటే కేవలం ఒక పదాన్ని మార్చుకోవడం కాదు, తన కుటుంబాన్ని, తన ఊరిని, తన మూలాలను తక్కువగా భావించడం నేర్చుకోవడం. ఆత్మవిశ్వాసంపై పడే తొలి దెబ్బ అక్కడే ప్రారంభమవుతుంది. భాషపై న్యూనతాభావం పెరిగిన చోట వ్యక్తిత్వ వికాసం కూడా దెబ్బతింటుంది.సినిమా ఈ ప్రక్రియను మరింత బలపరిచింది. దశాబ్దాల పాటు తెలంగాణ పలుకుబడి ప్రధానంగా రౌడీ పాత్రలకు, బంట్రోతు పాత్రలకు, చదువులేని వ్యక్తులకు, హాస్య పాత్రలకు మాత్రమే పరిమితమైంది. ప్రేక్షకుడి మనసులో "తెలంగాణ యాస అంటే నవ్వుకోవాల్సిందే" అనే అవచేతన భావన నాటబడింది. ఇది కేవలం వినోదం కాదు, ఒక సామాజిక సందేశం. ఒక భాషను హాస్యానికి పరిమితం చేయడం అంటే ఆ భాష మాట్లాడే సమాజాన్ని కూడా హాస్యానికి పరిమితం చేయడమే. అయితే తరువాతి కాలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అనేక చిత్రాలు ఈ దృక్పథాన్ని సవాలు చేశాయి. తెలంగాణ పాత్రలు మరింత సహజంగా, గౌరవప్రదంగా తెరపై కనిపించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, గత చరిత్రను మరచిపోవడానికి అది సరిపోదు.మీడియా పరిస్థితి కూడా చాలా వరకు ఇలాగే సాగింది. వార్తలు ఒక భాషలో, ప్రజల జీవితం మరో భాషలో నడిచాయి. టెలివిజన్ తెరపై తెలంగాణ మాట వినిపించినా, అది ప్రధానంగా హాస్య కార్యక్రమాల్లోనే వినిపించేది. వార్తల్లో, చర్చల్లో, అధికార సంభాషణల్లో తెలంగాణ భాషకు స్థానం లేకపోవడం యాదృచ్ఛికం కాదు. భాషను ఎవరు మాట్లాడాలి? ఎక్కడ మాట్లాడాలి? ఏ సందర్భంలో మాట్లాడాలి? అనే ప్రశ్నలకు కూడా అధికారం సమాధానాలు నిర్దేశించిన కాలం అది.అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తించాలి. "ప్రామాణిక భాష" అనే భావనను పూర్తిగా తిరస్కరించడం కూడా సరైన దారి కాదు. విద్య, న్యాయ వ్యవస్థ, పరిపాలన, ప్రచురణ వంటి రంగాలకు ఒక సాధారణ లిఖిత రూపం అవసరమే. కానీ ఆ ప్రమాణాన్ని మిగతా ప్రాంతాల భాషలను తక్కువ చేయడానికి ఉపయోగించినప్పుడే సమస్య మొదలవుతుంది. ప్రమాణం అనేది సమన్వయానికి ఉపయోగపడాలి, ఆధిపత్యానికి కాదు. ఒకే రూపమే భాష, మిగతావన్నీ తప్పు అనే భావన భాషాశాస్త్రానికి కూడా విరుద్ధం.భాషాశాస్త్రం స్పష్టంగా చెప్పేది ఏమిటంటే, జీవించి ఉన్న ప్రతి భాషలో ప్రాంతాలవారీగా భిన్న రూపాలు సహజంగా ఉంటాయి. తెలంగాణ తెలుగు, కోస్తా తెలుగు, రాయలసీమ తెలుగు——ఇవి పోటీ పడే భాషలు కావు, తెలుగు భాషా కుటుంబంలోని సహజ రూపాలు. ఒకటి మరొకదానికంటే ఉన్నతమైనది లేదా హీనమైనది అని చెప్పడానికి శాస్త్రీయ ఆధారం లేదు. భాష బలం ఏకరూపతలో కాదు, వైవిధ్యంలో ఉంటుంది. ఒకే రూపంలో నిలిచిపోయిన భాష మ్యూజియంలో ఉండొచ్చు, ప్రజల జీవితంలో కాదు.తెలంగాణ భాషలో కనిపించే ఉర్దూ, మరాఠీ, కన్నడ ప్రభావాలను కూడా కొందరు విమర్శిస్తుంటారు. కానీ భాషా సంకరం అనేది బలహీనత కాదు, చరిత్రకు నిదర్శనం. తెలంగాణ భౌగోళిక, రాజకీయ, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాల వల్ల ఈ ప్రభావాలు సహజంగా వచ్చాయి. అదే విధంగా తెలుగు మొత్తం సంస్కృతం, ప్రాకృతం, ఇంగ్లీష్ తదితర భాషల ప్రభావంతోనే అభివృద్ధి చెందింది. ఇతర భాషలతో సంబంధం లేకుండా ఏ జీవ భాషా ఎదగదు. అందువల్ల తెలంగాణ పదసంపదను "మిశ్రమం" అని తక్కువ చేయడం శాస్త్రీయ దృష్టికోణం కాదు.తెలంగాణ ఉద్యమం ఉద్ధృతంగా సాగిన రోజుల్లో ఒక విషయం అందరికీ స్పష్టమైంది. ఉద్యమ గీతాలు తెలంగాణ భాషలోనే పుట్టాయి. గ్రామాలను కదిలించిన జానపద కళాకారులు ప్రజలు మాట్లాడే భాషలోనే పాడారు. ఉద్యమ సభల్లో నాయకులు తెలంగాణ మాటలోనే ప్రజలతో మాట్లాడారు. ఎందుకంటే ప్రజల హృదయాన్ని చేరేది వారి స్వంత భాషే. ఉద్యమం రాజకీయ నినాదాలతో మాత్రమే విజయవంతం కాలేదు, ప్రజల భాషలో పలికిన ఆత్మగౌరవంతో విజయం సాధించింది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత భాష విషయంలో గణనీయమైన మార్పులు కనిపించాయి. సాహిత్యంలో, మీడియాలో, సాంస్కృతిక వేదికలపై తెలంగాణ భాష మరింత ఆత్మవిశ్వాసంతో వినిపించడం ప్రారంభమైంది. ఇది కేవలం భాషా మార్పు కాదు, ఒక సమాజం తన స్వరాన్ని తిరిగి పొందిన చారిత్రక ప్రక్రియ. అయినప్పటికీ ఈ ప్రయాణం ఇంకా పూర్తి కాలేదు. తెలంగాణ పదసంపదపై విస్తృత పరిశోధనలు జరగాలి. గ్రామీణ పదజాలం, వృత్తి ఆధారిత పదాలు, జానపద సాహిత్యం, సామెతలు, నానుడులు శాస్త్రీయంగా నమోదు కావాలి. పాఠ్యాంశాల్లో ప్రాంతీయ భాషా వైవిధ్యానికి తగిన స్థానం కల్పించాలి. డిజిటల్ ప్రపంచంలో తెలంగాణ భాషకు సాంకేతిక వనరులు అభివృద్ధి చేయాలి. భాషను కేవలం భావోద్వేగ నినాదంగా కాకుండా జ్ఞాన వనరుగా కూడా తీర్చిదిద్దాలి.ఇక్కడ మరో విషయం కూడా స్పష్టంగా చెప్పాలి. తెలంగాణ భాషకు గౌరవం ఇవ్వడం అంటే మరో ప్రాంత భాషను అవమానించడం కాదు. ప్రజాస్వామ్యం ఒక భాషను మరొక భాషపై నిలబెట్టమని చెప్పదు. ప్రతి ప్రాంత భాషకు సమాన గౌరవం ఇవ్వమని చెబుతుంది. సమానత్వం కోరడం ఆధిపత్యం కోరడం కాదు. తెలంగాణ భాష తన స్థానం సంపాదించుకోవడం అంటే మరొకరి స్థానం లాక్కోవడం కాదు, ఇంతకాలం నిరాకరించబడిన గౌరవాన్ని తిరిగి పొందడం మాత్రమే.చరిత్ర చివరికి మనకు నేర్పే పాఠం ఇదే. భూమిని కోల్పోయిన సమాజం మళ్లీ భూమిని సంపాదించుకోగలదు. సంపదను కోల్పోయిన సమాజం మళ్లీ సంపదను కూడబెట్టుకోగలదు. కానీ భాషను కోల్పోయిన సమాజం తన గుర్తింపునే కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా జరిగిన ప్రతి అస్తిత్వ ఉద్యమంలో భాషకు అంత ప్రాధాన్యం ఉంది. తెలంగాణ ఉద్యమం కూడా అదే సత్యాన్ని మరోసారి నిరూపించింది."ఇడుపు కాయితం" అనే పదం చివరికి మనకు చెప్పే సందేశం ఒక్కటే. ప్రజల నోటి నుంచి పుట్టిన పదాన్ని ఏ అధికారం శాశ్వతంగా చెరిపేయలేదు, చెరిపేయలేదు కూడా. భాష ప్రజలది. దాని యజమానులు కూడా ప్రజలే. ప్రజలు వాడే పదానికి చెల్లుబాటు లేదని చెప్పే ఏ వ్యవస్థ అయినా చివరికి చరిత్ర ముందే ఓడిపోతుంది. ఒక పదాన్ని ఎగతాళి చేయవచ్చు. ఒక పలుకుబడిని హేళన చేయవచ్చు. కానీ ఆ పదాన్ని పుట్టించిన సమాజాన్ని చరిత్ర నుంచి చెరిపేయడం ఎవరి వల్లా కాదు.అందుకే "ఇడుపు కాయితం" ఒక పదం కాదు,తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. అది ఒక భాషా రూపాన్ని సమర్థించే వాదన మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషి తన భాషలో మాట్లాడే హక్కుకు నిలువెత్తు సాక్ష్యం. భాషను గౌరవించడం అంటే ప్రజలను గౌరవించడం. భాషను కించపరచడం అంటే ప్రజల అనుభవాన్ని, వారి చరిత్రను, వారి అస్తిత్వాన్ని కించపరచడం. తెలంగాణ రాష్ట్రం సాధించిన అతిపెద్ద విజయాల్లో రాజకీయ సరిహద్దుల నిర్మాణం ఎంత ముఖ్యమో, తెలంగాణ ప్రజలు తమ స్వరాన్ని తాము వినిపించగలిగే ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడం కూడా అంతే గొప్ప విజయం. ఆ ఆత్మవిశ్వాసం నిలిచినంతకాలం తెలంగాణ భాష బతుకుతుంది. తెలంగాణ భాష బతికినంతకాలం "ఇడుపు కాయితం" వంటి పదాలు కేవలం పదాలుగా కాదు——ఒక సమాజం తన స్వరాన్ని తిరిగి సాధించుకున్న చారిత్రక చిహ్నాలుగా తరతరాలకు నిలిచిపోతాయి.



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు

## ఇంకుడుగుంతలతో భూగర్భజలాల పెంపునకు తోడ్పాటు: ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి జూలై 01 వెలుతురు:**

ఇంకుడుగుంతల ఏర్పాటుతో వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భజలాల మట్టం పెరుగుతుందని పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. పాపిరెడ్డినగర్ బస్తీలోని రెయిన్బో పాఠశాలలో పాఠశాల కరెస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను, ఏబీఐ డిజిటల్ స్క్రీన్ను చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యాసంస్థతో పాటు కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. భగవంత్ రెడ్డి, ఏ. ప్రభాకర్ రెడ్డి, కనక రెడ్డి, డి. తిరుపతి రెడ్డి, పండు గౌడ్, జి. వసంత్ రెడ్డి, గోపాల్ హెచ్, రాజా రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాద్ పల్లి గ్రామానికి విచ్చేసిన ఇబ్రహీంపట్నం బస్సుడిపో మేనేజర్ సుజాతను సన్మానం

- **దాద్ పల్లి గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్, ఉపసర్పంచ్ కావేటి నర్సింగ్ రావు**



**మంచాల వెలుతురు జులై 01:**

మంచాల మండలం దాద్ పల్లి గ్రామానికి మధ్యాహ్నం సమయంలో ఇబ్రహీంపట్నం నుండి దాద్ పల్లి గ్రా మానికి అదనంగా బస్సులు రాకపో కలు కొనసాగించాలని కోరుతూ గ త కొద్దిరోజుల క్రి తం ఇబ్రహీంపట్నం డిపోమేనేజర్ సుజాతను కలిసి వినతిపత్రం అందజేసిన దాద్ పల్లి గ్రామ స ర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్ ఉపసర్పంచ్ కావేటి నర్సింగ్ రావు మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ వారి వినతి మేరకు వెంటనే స్పందించిన డిపో మేనేజర్ దాద్ పల్లి గ్రామానికి విచ్చేసి సందర్శించి బస్ వచ్చే రూట్ ను పరిశీలించారు మధ్యాహ్నం సమ యంలో అదనంగా బస్సు రాకపోకలు కొనసాగించడానికి డిపో మేనేజర్ సుజాత దాద్ పల్లి గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్ ఉపస ర్పంచ్ కావేటి నర్సింగ్ రావు మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ డి పో మేనేజర్ సుజాతను శాలువతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆర్టీసీ కార్మికులు నారాయణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్నగర్లో బీఎల్ఏలతో సమీక్ష



- **ఎస్ఐఆర్పై దానం నాగేందర్ అవగాహన**
- **42 బూత్ల ఏజెంట్లతో సమావేశం**
- **నామినేషన్ ఫారంపై సూచనలు**
- **ఓటర్లకు సమాచారం చేరవేయాలని పిలుపు**

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్నగర్ డివిజన్ పరిధిలోని 42 బూత్ల బూత్ లెవెల్ ఏజెంట్లతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ నాయకుడు ఎం. రోహిత్ ముదిరాజ్, హిమాయత్నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని వివరించారు.అలాగే నామినేషన్ ఫారం నింపే విధానాన్ని వివరించి, ఆ సమాచారాన్ని ఓటర్లకు చేరవేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయనందుకు నిరసనగా జులై 2న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**




ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 2న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్ నిర్వహిస్తున్నట్లు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్ లు ప్రవేశపెట్టినప్పటికీ రాష్ట్రంలోని 14 లక్షల మంది పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు రావలసిన ఎనిమిది వేల కోట్ల ఫీజుల బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థులను ఉన్నత విద్య నుండి దూరం చేయాలని కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని, అదేవిధంగా 30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మిందని, నిన్న గాక మొన్న రిజర్వ్ బ్యాంక్ ఇండియా ద్వారా 21 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకుందని అయినప్పటికీ ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వానికి మనసు ఒప్పడం లేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం ఆదాయం అంతా బడాబడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతుందని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,సమీర్, రాంబాబు యాదవ్ మీనాక్షి, మనీచందు, కీర్తన, అయాజ్, మహిమ, యోగేశ్వర్, శ్రీనివాస్ నాగరాణి, కార్తీక్, తేజశ్రీ, శివశంకర్, శివాలోకేష్, మేఘన తదితరులు పాల్గొన్నారు .

# డాక్టర్స్ డే సందర్భంగా లక్ష్మి హెల్త్ కేర్ హాస్పిటల్లో ఘనంగా వేడుకలు

- **వైద్య నారాయణో హరి.. వైద్యుల సేవలు సమాజానికి ఆదర్శం : ఎంపీ ఈటల రాజేందర్**
- **వైద్యులు మానవాళికి దేవుని ప్రతిరూపాలు : బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రాణా రజ్జు భయ్యా**




**వనస్థలిపురం, వెలుతురు జూలై 01:**

జాతీయ వైద్యుల దినోత్సవం (Doctors' Day) సందర్భంగా వనస్థలిపురంలోని లక్ష్మి హెల్త్ కేర్ హాస్పిటల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆరోగ్య శాఖ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "వైద్య నారాయణో హరి" అనే నానుడికి తగ్గట్టుగా వైద్యులు భగవంతుని స్వరూపమని అన్నారు. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు నిజమైన సేవామూర్తులని కొనియాడారు.కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అందరూ ప్రాణాలకు తెగించి సేవలందించారని గుర్తుచేశారు. మహేంద్రహిల్స్లో తొలి కరోనా కేసు నమోదైన సమయంలో నెలకొన్న భయాందోళనలను గుర్తు చేస్తూ, ఆరోగ్య శాఖ మంత్రిగా తానే స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వైద్య సిబ్బందికి ధైర్యం చెప్పానని తెలిపారు. పీపీఈ కిట్లు, శానిటైజర్లు, అవసరమైన మందులు అత్యవసరంగా సమకూర్చి కరోనా మహమ్మారిని యుద్ధ ప్రాతిపదికన ఎదుర్కొన్నామని వివరించారు."మనిషి ఎంత గొప్పవాడినని భావించినా ప్రకృతి ముందు అందరూ సమానమేనని కరోనా నిరూపించింది. అలాంటి క్లిష్ట సమయంలో ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన వైద్యులు, వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బందికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని అన్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర పూర్వ మీడియా సెల్ కన్వీనర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులురాణా (రజ్జు భయ్యా ) మాట్లాడుతూ, వైద్య వృత్తి అనేది కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవ సేవకు అంకితమైన గొప్ప ధర్మమని అన్నారు. రోగి ప్రాణాలను కాపాడేందుకు కుటుంబాన్ని సైతం పక్కనబెట్టి రాత్రింబవళ్లు సేవలందించే వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శప్రాయులని కొనియాడారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కోట్లాది ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ల త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అపూర్వమని, ప్రతి వైద్యుడి సేవకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి వైద్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, రానా ప్రతాప్ (రాజు భాయ్) పాల్గొన్నారు.అలాగే డాక్టర్ వంశీకృష్ణ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), డాక్టర్ శ్వేత (మెడికల్ డైరెక్టర్), డాక్టర్ శ్రీకాంత్ సుశీల్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్), శ్రీమతి సృజన (డైరెక్టర్–అడ్మిన్) తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవలందిస్తున్న డాక్టర్లకి అవార్డులు ప్రదానం చేయడంతో పాటు, సేవా విశిష్టత కనబరిచిన పలువురు వైద్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రీహాబిలిటేషన్ వార్డును ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మానవాళి ఆరోగ్య పరిరక్షణ కోసం వారు చేస్తున్న సేవలు నిరంతరం కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

## పంప్ ఆపరేటర్ పై దాడికి పాల్పడ్డ ట్యాంకర్ డ్రైవర్ విధుల తొలగింపు

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూలై 01:**

గాజులరామారం సర్కిల్ షాపూర్ నగర్ సెక్షన్, వార్డ్ 291లో గల హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ సివరేజ్ బోర్డులో ట్యాంకర్లకు నీరు పంపించే ఆపరేటర్ గా ఔట్సోర్సింగ్ ఉద్యోగంతో గత 20 సంవత్సరాలుగా పి.కృష్ణ విధులు నిర్వహిస్తున్నాడు. నీటి ట్యాంకర్ కాంట్రాక్ట్ యజమాని ద్వారా డ్రైవర్ గా నియమింపబడి ట్రాక్టర్ వాహనం నెంబర్ టీజీ 13 టి 3025 అదే టాంకర్ వాహనంపై పనిచేస్తున్న డ్రైవర్ రవి మంగళవారం రోజువారి విధుల్లో భాగంగా నీటి కోసం జలమండలి కార్యాలయంకు వచ్చి ట్యాంకర్ లైన్ లో భాగంగా కొంత తగాదా ఏర్పడి అకారణంగా పంప్ ఆపరేటర్ కృష్ణపై బూతులు తిడుతూ దాడికి పాల్పడడం జరిగింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగి కృష్ణ దాడి విషయం యూనియన్ దృష్టికి తీసుకెళ్లడంతో హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఆర్ టియు నాయకులు, జలమండలి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ పి.నారాయణ నేతృత్వంలో మంగళవారం హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అండ్ఎస్ బి డీజీఎం అధికారి రవి నాయక్ ను కలిసి విధి నిర్వహణలో ఉన్న కృష్ణపై దాడి చేసిన ట్యాంకర్ డ్రైవర్ పై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా నియంత్రించాలని డీజీఎం కు వినతి పత్రం అందజేశారు. అందుకు డీజీఎం సానుకూలంగా స్పందించి ట్యాంకర్ వాహన కాంట్రాక్టర్ ను పిలిచి దాడికి పాల్పడ్డ డ్రైవర్ రవిని ఇకపై జలమండలి వాటర్ పంపు విధులకు ఆయన రావద్దని సదరు కాంట్రాక్టర్ను ఆదేశించారు, దీనితో కాంట్రాక్టర్ సైతం ఇకపై డ్రైవర్ రవిని విధుల్లో తొలగిస్తున్నట్లు తెలుపడంతో గొడవ సద్దుమణిగింది. ఉద్యోగులకు ఇబ్బంది కలిగితే కఠిన



చర్యలు ఉంటాయని పి.నారాయణ హెచ్చరించారు. ప్రజలకు నీరు అందించడంలో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిపై దాడి జరగడం సిగ్గుచేటని విమర్శించారు. ఈకార్యక్రమంలో బిఆర్ టియు ప్రధాన కార్యదర్శి బి.కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, రాజారత్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు నిస్వార్ధంగా అందించాలి

- **వైద్యులు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి.**
- **అత్యవసర ఆరోగ్య సేవలు అవసరం ఉన్నవారికి తక్షణమే సేవలు అందించాలి**
- **డా: పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, హైదరాబాద్.**






**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా బుధవారం రోజున కిమ్స్ సన్ షైన్, బేగంపేట్ హాస్పిటల్ ఆడిటోరియంలో వైద్యుల దినోత్సవ కార్యక్రమం జిల్లా వైద్య &ఆరోగ్యశాఖ అధికారి తరపున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా: పుట్ల శ్రీనివాస్ , జిల్లా వైద్య &మరియు ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ గారు మాట్లాడుతూ వైద్యులు అంకిత భావంతో, నిస్వార్ధంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు. సమయపాలన పాటిస్తూ రోగులను స్వయంగా పరీక్షిస్తూ వారి వ్యాధికి సంబంధించిన విషయాలను కూలంకషంగా రోగితో చర్చించి రోగులకు మనో ధైర్యాన్ని, వైద్యాన్ని అందించాలి .వైద్యులు అత్యవసర సేవలకు సత్వరము స్పందిస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. హైదరాబాదులోని మారుమూల మురికివాడలో నివసిస్తున్న ప్రజలకు ప్రైవేట్ హాస్పిటల్ భాగస్వామ్యంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు హాస్పిటల్ కి వచ్చినప్పుడు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ఎంతో అవసరమని దానివల్ల రోగి అనారోగ్యం ఇబ్బంది నుండి ఉపశమనం పొందుతాడని తెలియజేశారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఆరోగ్య సేవలు కనబరిచిన ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ను, మెడికల్ ఆఫీసర్స్ కు ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ సీఈవో డా: సుధాకర్ యాదవ్, డా: శ్రీధర్ కస్తూరి, సీనియర్ కార్డియాలజిస్ట్, సన్షైన్ హాస్పిటల్, డా: చల్లా దేవి, జిల్లా టీబి అధికారి, డా: అనిత జిల్లా అదనపు వైద్యాధికారి,డా: శ్రీధర్ వ్యాధి నిరోధక టీకాల అధికారి,డా: డాక్టర్ సాయి బాబా, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ , వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ భూములపై కోర్టు స్టే ఆర్డర్ ఉన్న జెసిబిలతో రైతుల పంటపై దౌర్జన్యం

- **రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల నష్ట పరిహారాన్ని చెల్లించాలి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తీవ్రఅ సంతృప్తి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు జూలై 01:**

యాచారం మండలం ఫ్యూచర్ సిటీ పేరుతో పేదలభూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కుర్మిద్ద,మేడిపల్లి గ్రామాల్లో రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి సాగు చేసినపంట,విత్తనాలనుజేసీబీలతో తొల గిస్తున్న అ ధికారులుపోలీసులకు,రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికారులు తమ భూముల్లోకి బలవంతంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ వ్య వహారంపై స్వయంగా కాంగ్రెస్ కార్యకర్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం రై తులకు తగిన న్యాయం చేయకపో తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి భ విష్యత్తు ఉండదని ఈ మూడు గ్రామాల ముందు ఫార్మసిటీ తర్వాత ఫ్యూచర్ సిటీ అని ప్రగాఢాలు పలు కుతున్న ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని మూడు గ్రామాల రై తాంగం ముక్కుమ్మడిగా ప్రభుత్వం పై దాడికి దిగుతామని అన్నారు.



## అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పంపిణీ

- **ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. ఎమ్. హుస్సేని (ముజీబ్)**

**బషీర్ బాగ్ వెలుతురు 1 జులై :**



అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పాఠశాల అవసరాల నిమిత్తం ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. ఎమ్. హుస్సేని (ముజీబ్) విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అండగా నిలవడం, వారి ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం విద్యా, వైద్య రంగాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. సేవా కార్యక్రమంలో కె.ఆర్ రాజ్ కుమార్ వైదిక్ శ్రేష్ఠ ముఖి శ్రీధర్ చంద్రశేఖర్ సుదర్శన్ గౌడ్ సత్యనారాయణ సుమన్ వహీద్ ముస్తఫా అబ్బాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి బృందం ట్రస్ట్ ప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్యంపై గురి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలి

- **జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. ప్రమీల**

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జూలై 01:**

ప్రభుత్వానివి పేద పాఠశాలలు కావని ఉత్తమ విద్యాసంస్థలని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. ప్రమీల తెలిపారు. పట్టుదలతో చదివి లక్ష్యంపై గురి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక, జనగాం గ్రామాల్లోని జడ్పీ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల లో బుధవారం నిర్వహించిన సమావేశాల్లో ఆమె ప్రసంగించారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు సమకూర్చిన "స్టూడెంట్స్ కిట్" లను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తో కలిసి విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల మాట్లాడుతూ, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివానని, తాను ఈ స్థానంలో ఉండడానికి అప్పట్లో తనకు పాఠాలు బోధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుల గొప్పతనం అని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యంపై గురి పెట్టి పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ నవోదయ విద్యాలయంలో చదివిన తుపాకుల రవి, అతని మిత్రులు కలిసి రిలయబుల్ ట్రస్టును స్థాపించి వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయం అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.







### ప్రభుత్వ పాఠశాల వృక్షం లాంటిది: డీఈవో బిక్షపతి

ప్రభుత్వ పాఠశాల వృక్షం లాంటిదని ఎంతోమందికి ఆవాసం కల్పిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ప్రైవేటుపై మోజుతో పిల్లలను అటువైపు పంపితే ప్రభుత్వ పాఠశాలలు మూత బడతాయని నిరుద్యోగులకు ఉపాధి లభించదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు మూతబడిన పాఠశాలలను తెరిపించామన్నారు సెప్టెంబర్ నుంచి అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికా ప్రకారం కృషి చేయనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల కు చెందిన 1139 మంది విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్, పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ ఉచితంగా అందజేసిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవిని అభినందించి సన్మానించారు.

### సేవ కోసమే రిలయబుల్ ట్రస్ట్ : తుపాకుల రవి, మేనేజింగ్ ట్రస్టీ

ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ నవోదయ విద్యాలయంలో చదువుకున్న తాను తన మిత్రులను కలిసి రిలయబుల్ ట్రస్టును స్థాపించామని, ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అనాథ బాలలకు సేవలందిస్తున్నామని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. కరోనా సమయంలో వేల మందికి ఆహార పొట్లాలు, ఔషధాలు పంపిణీ చేశామని, కండర క్షీణత బాధితులకు కుష్టు రోగులకు వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మరొకరికి సేవ చేసేంత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, కే. ఉదయ అధ్యక్షత వహించారు. ఎంఈఓ జి. శ్రీనివాస్, సర్పంచులు గజం అనిత, లోడే రఘు, జడ్పీ ఉన్నత పాఠశాలల రమాదేవి, రఘుమారెడ్డి, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్య ప్రాముఖ్యతను తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# వీబీజీ-రామ్‌జీ విధానాన్ని రద్దు చేసి - ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

- **రామన్నపేట మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 01:**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన వీబీజీ–రామ్‌జీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో రామన్నపేట మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలు మండల కేంద్రంతో పాటు మునిపంపుల, కొమ్మాయిగూడెం, వెల్లంకి, ఇస్కిళ్ళ, నేర్నెముల గ్రామాల్లో జరిగాయి. స్థానిక శుభాష్ సెంటర్ లో జరిగిన నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి, మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చర్యలు చేపడుతోందని విమర్శించారు.వీబీజీ– రామ్‌జీ విధానం అమలుతో ఉపాధి హామీ పనుల్లో కార్మికులకు అనేక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, పనిదినాలు తగ్గిపోవడంతో పాటు వేతనాల చెల్లింపుల్లో జాప్యం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు, కార్మిక సంఘాలు కలిసి ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే వీబీజీ–రామ్‌జీ విధానాన్ని ఉపసంహరించుకొని,ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, పనిదినాలను పెంచి, కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్.మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, జంపాల అండాలు.మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, ఆవనగంటి నగేష్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంతేపాక శివ కుమార్, నీల అయిలయ్య, మేడబోయిన శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, నాగటి ఉపేందర్, శానాగొండ రాము, ఆవనగంటి స్వామి, పాలెం అంజయ్య, జోగుల ధనలక్ష్మి , గుణగంటి మల్లేశం, బాణాల నవీన్ రెడ్డి, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో గణన ఫారాలు నింపిన మాజీ సర్పంచ్ రాజేష్ గౌడ్

- **రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కార్యక్రమం**

**మునుగోడు వెలుతురు జూలై 01:**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణన ఫారాల పరిశీలన, నింపే ప్రక్రియను కొనసాగించారు. ఎన్యూమరేటర్లు అందజేసిన గణన ఫారాలను 2002 ఓటర్ల జాబితా ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేశారు.నల్లగొండ జిల్లా రత్తిపల్లిలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏగా మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ స్వయంగా గణన ఫారాలను నింపి ఓటర్లకు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని అవసరమైన వివరాలను అందించాలని ఆయన కోరారు.

# గుట్ట దేవస్థానం బోర్డు లో సభ్యులుగా తెలంగాణ వ్యతిరేకులను నియమించడం అసమంజసం

- **బి. ఆర్. ఎస్. పార్టీ, మోత్కూర్.**

**మోత్కూర్, జులై 1,వెలుతురు న్యూస్ :**

రేవంత్ రెడ్డి వందకు వందశాతం చంద్రబాబు కనుసన్నల్లో పని చేస్తున్నాడు అన్నదానికి నిదర్శనమే యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు నియామకం అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి,మండల అధ్యక్షులు పొన్నేబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు జంగశ్రీను, రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండా సోంమల్లు అన్నారు. మొదటి నుండి తెలంగాణరాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నవాళ్లకు,తెలంగాణ ఏర్పడ్డాక బాధతో 11 రోజులు ఉపవాసం ఉండి తెలంగాణ మీ అయ్యా జాగిరా అన్న కుటుంబానికి బోర్డుమెంబర్ ఇవ్వడాన్ని ఖండి స్తున న్మ న్నారు.జిల్లా మీపార్టీ



ఎమ్మెల్యే లకు తెలువకుండా గుట్టుచప్పుడు కాకుండా బోర్డు నియామకం జరిగిందంటే ఆపదవులను ఎన్ని కోట్లకు అమ్ముకున్నావో అని అన్నారు. తెలంగాణ వ్యతిరేకపార్టీలకు,మనరాష్టానికి స్వాగతం పలకడానికి రేవంతుకు సిగ్గుండాలన్నారు.పదవి మీద మోజుతో మోడీ చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణరాష్టాన్ని ఆగంచేయాలని చూస్తే సహించేదిలేదన్నారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నకిరేకంటి మొగులయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 01:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నకరేకంటిమొగులయ్య నన్ను నియమించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ ఎన్ రాంచందర్ రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు నాయొక్క నియమాకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి మరియు జిల్లా ఇన్చార్జి హృదయ్ ప్రతాప్ అన్న కి అదే విధంగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి కి మరియు కాసం వెంకటేశ్వర్లు కి మరియు గంగిడి మనోహర్ రెడ్డి కి మరియు బూర నర్సయ్య గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.



నాపై పూర్తి నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించినందుకు నా వంతు కృషిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను. భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో ముందుకు తీసుకుపో యేందుకు ఒక సైనికుడిలా పని చేస్తాను. నేను గతంలో బిజెపి జిల్లా కార్యదర్శి గా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. అదేవిధంగా నకరేకల్ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది.హర్షం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన సందర్భంగా నల్లగొండ జిల్లా మరియు నకరికల్లు నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు జిల్లా పదాధికారులు పై స్థాయి నాయకులందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# పాము కాటుతో వ్యక్తి మృతి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 01:**



పిర్యాది అయిన నీర్నేముల గ్రామానికి సుర్వి అశోక్ అక్క అయిన సుర్వి పద్మ, వయస్సు:58 సంవత్సరాలు, తన గ్రామం లో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుంది, తేది 30.06.2026 రోజు అందజ సాయంత్రం 04.00 గంటల సమయం లో ఉతికిన బట్టలను తన ఇంటి వెనుకాల ఉన్న ఖాళి స్థలం లో ఉన్న సెంట్రింగ్ చేక్కలపై అరవేస్తుండగా అదే సమయం లో ఒక గుర్తి తెలియని పాము ఎడమ కాలు మడమ పై కాటు వేయడం తోఆమె ను రామన్నపేట ఆసుపత్రికి చికిత్స గురించి పిర్యాది కొడుకు మహేష్ తరలించిగా అక్కడ చికిత్స అనంతరం ఆమె ను మెరుగైన చికిత్స గురించి నల్లగొండ లోని ప్రభుత్వ హాస్పిటల్ కు సాయంత్రం అందజ 06.00 గంటల సమయం లో తరలించగా అక్కడ పరీక్షించగా అప్పటికి మరణించినాడని నిర్దారించినారని పిర్యాదు రాగా అక్కడే కేసు నమోదు చేసి ఈ రోజు పోస్టుమార్టం చేపించి డెడ్ బాడీని ని పిర్యాది కి అప్పగించి దర్యాప్తు చేస్తున్నాము. డి.నాగరాజు, ఎస్సై రామన్నపేట.

# గ్యాస్ గోదాం ను తనిఖీ చేసిన సివిల్ సప్లై డి. ఎం.హరికృష్ణ

**మోత్కూర్, జూలై 1 వెలుతుర న్యూస్ :**

విని యోగదారులకు గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా ఉపేక్షించేది లేదని, యాదాద్రి భువనగిరి జిల్లా TGSCSC లిమిటెడ్ జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ హెచ్చరించారు. డోర్ డెలివరీలో పారదర్శకత పాటించడంతో పాటు ప్రతి సిలిండర్‌ను వినియోగదారుల ఇంటికే చేరేలా చూడాలని అన్నారు. బుధవారం మోత్కూర్‌లోని భారత్ గ్యాస్ గోదాం, కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన గోదాంలోని స్టాక్, రికార్డులు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారుల పేరుతో ఎలాంటి అక్రమాలు, ఆలస్యం, అదనపు వసూళ్లు లేదా డోర్ డెలివరీలో నిర్లక్ష్యం జరిగినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్ అందేలా అధికారులు, డెలివరీ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదని అన్నారు . అనంతరం గోదాంలోని సిలిండర్ల నిల్వలను రికార్డులతో సరిపోల్చి పరిశీ



లించగా అన్నీ సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ఉన్న వినియోగదారులను స్వయంగా అడిగి పంపిణీ విధానంపై ఆరా తీశారు.స్టాక్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండటంపై జిల్లా మేనేజర్ సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఇదే పారదర్శకతను నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో TGSCSC లిమిటెడ్ భారత్ గ్యాస్ కార్యాలయ ఇన్‌చార్జి చిప్పలపల్లి యాదగిరి, సిబ్బంది యాకు, రామ్, ప్రభాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ గారిచే ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**మోత్కూర్, జులై 1,వెలుతురు న్యూస్ :**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలో పుచ్చకాయల స్వాతి మహేందర్ రెడ్డి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన దంపతులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, నాయకులు డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరులో 'PSR క్లినిక్' ను ప్రారంభించిన ఎం. పి, ఎమ్మెల్యే

**మోత్కూరు, జూలై 01,వెలుతురు న్యూస్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన PSR క్లినిక్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ లు బుధవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ (DCC) ఉపాధ్యక్షులు మరియు హాస్పిటల్ అధినేత పైళ్ళ సోమిరెడ్డి ఆధ్వర్యంలో, డాక్టర్ గోపి పైళ్ళ MBBS,నేతృత్వంలో ఈ క్లినిక్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్లు శ్రీకాంత్ వెంకటేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**జూలై 2, 3 తేదీల్లో ఖాళీగా ఉన్న మైనారిటీ సీట్ల భర్తీ....**



**జహీరాబాద్ వెలుతురు జూలై 01:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అల్గోల్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ (బాయ్స్–1) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఖాళీగా ఉన్న మైనారిటీ విద్యార్థుల సీట్ల భర్తీకి జూలై 2, 3 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కలీం సిద్ధిఖీ జమీల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ స్పాట్ అడ్మిషన్ల ద్వారా 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం MPC–JEE కోర్సులో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశాలు మైనారిటీ విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో నేరుగా పాఠశాల లేదా కళాశాల ప్రాంగణానికి హాజరుకావాలని సూచించారు. మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత (First Come, First Served) విధానంలో అడ్మిషన్లు కల్పిస్తామని తెలిపారు.అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 99590 23682, 94407 77782 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కలీం సిద్ధిఖీ జమీల్ కోరారు.

# గొడవలను ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేయాలి....!

- రెండు కులాల గొడవను పార్టీలకు అంటించవద్దు.
- తెలంగాణ యువజన సంఘాల సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ..



**కరీంనగర్ వెలుతురు జూలై 01:**

సంఘాల పేరు చెప్పి గ్రామాల్లో గొడవలు రెచ్చగొట్టే నాయకులపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ బుధవారం నాటి మీడియా సమావేశం లో కోరారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం లో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు కులాల మధ్య ఇటీవల జరిగిన చిన్న గొడవ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వరకు వెళ్ళిందని అన్నారు. ఈ క్రమంలో వాస్తవంగా జరిగిన గొడవ లో సంబంధం ఉన్నవారిపై, గొడవ లో పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై కేసులు నమోదు చేయుటకు సమర్ధమైన కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఉన్నదని తెలిపారు. కాగా గొడవ కు సంబందించిన పూర్తి విషయాలు తెలవని బయటి వ్యక్తులైన తెలంగాణా శ్యామ్ అలియాస్ పగిడిపల్లి శ్యామ్, కేవిపిఎస్ సంఘం నాయకులు గా చలామణి అవుతూ దందాలు చేసే తిప్పారపు సురేష్,మార్వాడి సుదర్శన్, సోషల్ మీడియా వేదిక గా నిరంతరం హిందువులపై విషం చిమ్మే రెంజర్ల రాజేష్ అనే కొత్తపల్లి గొడవ ను రాష్ట్రం లోని రెండు కులాల మధ్య చిచ్చురేపాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే పార్టీలకు సంబంధం లేకున్నా కూడా గ్రామంలోకి వచ్చి పత్రికా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో ఉన్నటువంటి సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టే కుట్రలు పన్నుతున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు సంబంధం లేకున్నా కూడా అసభ్య పదజాలంతో దూషించిన తెలంగాణ శ్యామ్, రేంజర్ల రాజేష్ లపై అలాగే పార్టీలకు,హిందూ సంస్థ లకు సంబంధం లేకున్నా కూడా ఆదారం లేకుండా ఆరోపణలు చేస్తున్న కేవీపిఎస్ సంఘం పేరుతో మీడియా సమావేశాలు నిర్వహించిన తిప్పారపు సురేష్, మార్వాడి సుదర్శన్ లపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.సబ్బండ వర్గాలతో కలిసి మెలిసి ఉండే వారి మధ్య చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు సహనంతో పరిష్కారం చేసుకోవాలని లేదంటే చట్టం ముందుకు వెళ్లాలని సూచించారు. గొడవకు, గ్రామానికి సంబంధం లేని బయటి వ్యక్తులు వచ్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. రెండు కులాల మధ్య జరిగిన గొడవను రాజకీయ పార్టీలకు అంటించి చలి మంటలు కాచుకునే వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకుండా గ్రామస్తులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం అరుణ్ బీజేవైఎం మండల అధ్యక్షులు పిట్ట మహేష్ జాడీ రాజు కొంకటి గణేష్ మద్దూర్ మహేందర్ బోయిన్ అభిషేక్ వర్మ తదితరులు ఉన్నారు.

# దిగ్వాల్ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యకు అధికారుల ప్రశంసలు

- ఆకస్మిక తనిఖీలో మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, విద్యా ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్ రావు....





**జహీరాబాద్ వెలుతురు జూలై 01:**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మండల స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, పారిశుధ్యం, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ), ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఎంపీఈఓ వెంకట రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్‌తో కలిసి తరగతి గదులు, టాయిలెట్లు, పాఠశాల తోట, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పురోగతి, పాఠశాల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించారు.పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల ప్రతిభ తనను ఆకట్టుకున్నాయని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి సంవత్సరం బాసర ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ కోర్సులకు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల విజయానికి నిదర్శనమని పేర్కొంటూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.అక్షయపాత్ర సంస్థ ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన ఆయన, భోజనం నాణ్యత బాగుందని ప్రశంసించారు. అనంతరం దిగ్వాల్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేసి కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అక్కడ కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరికీ వేదమే లక్ష్యం.. వేద విద్య విస్తరణే ఆశ్రమ ధ్యేయం

- దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో 33 మంది నూతన విద్యార్థులకు లింగదీక్షలు...
- దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్...





**ఝరాసంగం వెలుతురు జూలై 01:**

భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సంప్రదాయాల పరిరక్షణతో పాటు వేద విద్యను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ ఆశ్రమ ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ అన్నారు.బుధవారం దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు నిర్వహించి వేద విద్యను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యువతలో భారతీయ విలువలు, ధార్మిక చింతనను పెంపొందించేందుకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి, మహామండలేశ్వరులు సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విజయవంతంగా కొనసాగుతుండడం అభినందనీయమన్నారు. వేదాంత జ్ఞానంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, అన్ని వర్గాల విద్యార్థులకు వేద విద్యను అందించాలనే లక్ష్యంతో సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.అంతకుముందు ఆశ్రమ ఆవరణలో లక్ష జపయజ్ఞం నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో రాజయోగ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి మాత, ఆనంద గిరి, శివశక్తి, అనిత, శ్రీపాద్ స్వామి, చింటూ స్వామి తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కరీంనగర్ 54వ డివిజన్ అశోక్ నగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం, భయం గుప్పిట్లో స్థానికులు...





**కరీంనగర్ వెలుతురు జూలై 01:**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్, అశోక్ నగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రస్థాయికి చేరుకుంది. కుక్కల స్వైర విహారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రోడ్డుపై నడిచే మహిళలు స్థానికులు కుక్కల దాడి భయంతో బయటకు రావడానికి జంకుతున్నారు.,కుక్కలు గుంపులుగా వచ్చి ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండటంతో, చాలామంది కింద పడి గాయాలపాలవుతున్నారు.స్థానికంగా మాంసం విక్రయాలు జరగడం ఆ వ్యర్థాలను అక్కడే పడవేయడం వల్ల కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. వ్యర్థాలు తిని కొన్ని కుక్కలు దుర్వాసన కలిగి చర్మ ఊడి పోయి వాడల్లో తిరుగుతున్నాయి. డివిజన్లో సమస్య తీవ్రతరం కావడంతో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి వెంకట రమణ స్పందించారు. ఈ మేరకు బుధవారం రోజుననఆమె కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. డివిజన్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని కార్పొరేటర్ గోట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ ,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కరీంనగర్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు





**కరీంనగర్ వెలుతురు జూలై 01:**

కరీంనగర్ రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ , ప్రజల బాధ్యత' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంపక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లతో పాటు చాక్లెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలను నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు బట్ట బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు చీరలను అందజేసి, వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాడం శివకాంత్, సెక్రటరీ బట్టు వినోద్, ట్రెజరర్ మెతుకు కృష్ణ చైతన్య, లయన్ లంబు సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు వంగల రవి గోపాల్, అప్పాల శ్రీనివాస్, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేఖపూర్ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

- ఆర్అండ్‌బీ అధికారులపై ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆగ్రహం...
- బాధితులకు న్యాయం చేస్తామని హామీ...
- గ్రామ సర్పంచ్ చేష్మొద్దీన్ తో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే....



**జహీరాబాద్ వెలుతురు జూలై 01:**

రామ్‌నగర్–బోనస్‌పూర్ వయా శేఖపూర్ రోడ్డు నిర్మాణ పనులు మంజూరై మూడేళ్లు దాటినా పనులు సకాలంలో పూర్తి కాకపోవడంపై జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం శేఖపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మొద్దీన్‌తో కలిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత అసెంబ్లీ సమావేశాల్లో శేఖపూర్ రోడ్డు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితుల వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్‌తో చర్చించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఇంజినీర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రోడ్డు పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా, జేజే కన్స్ట్రక్షన్స్‌కు పనులు అప్పగించారని తెలిపారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల కారణంగా పనులు ప్రారంభం కాలేదన్నారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో గతంలో మంజూరైన 12 కిలోమీటర్ల బీటీ రెన్యూవల్ పనులు రద్దై, అదే బడ్జెట్‌తో శేఖపూర్ గ్రామ పరిధిలో 1,200 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు అనుమతి లభించిందని వివరించారు.మిగిలిన రోడ్డు నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను గుత్తేదారు మీర్ జావీద్ అలీ నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. పనులు వేగంగా పూర్తయ్యేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, గ్రామ ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి సంజీవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, డీలర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డమిది విజేందర్‌రెడ్డి, మిథున్‌రాజ్, ఆర్అండ్‌బీ అధికారులు, మాజీ చైర్మన్ తాంజీమ్, షేక్ అహ్మద్, మొహమ్మద్ నసీర్, ఆరిఫ్ అలీ, మొహమ్మద్ అబ్దుల్ రావుఫ్, మెంబర్ మరియం సైఫ్, మాజీ ఉపసర్పంచ్ మహబూబ్ ఖాన్, లతీఫ్ బీ, అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలపై టీజీవీపీ ఆందోళన.. వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ ముందు ధర్నా

- గుర్తింపు నంబర్ వెల్లడించాలని డిమాండ్.. విద్యార్థి నాయకుల అరెస్టు...
- విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని టీజీవీపీ విజ్ఞప్తి...




**జహీరాబాద్ వెలుతురు జూలై 01:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న వుడ్ రాక్ వరల్డ్ స్కూల్‌కు గుర్తింపు లేదని ఆరోపిస్తూ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.టీజీవీపీ నాయకులు పాఠశాల యాజమాన్యాన్ని కలిసి పాఠశాల గుర్తింపు (రికగ్నిషన్) నంబర్‌ను చూపించాలని కోరారు. అయితే యాజమాన్యం స్పందించలేదని ఆరోపిస్తూ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ముందు నిరసనకు దిగారు.ధర్నా నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు టీజీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కే. యాదగిరి మాట్లాడుతూ, గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు పాఠశాల గుర్తింపును ధృవీకరించుకున్న తర్వాతే పిల్లలను చేర్పించాలని సూచించారు.అంతేకాకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అలాంటి విద్యాసంస్థలపై మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో టీజీవీపీ పట్టణ అధ్యక్షుడు సంపత్, నాయకులు వర్ధన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 01 :**





సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్, మాసన్ పల్లి, కల్హేర్, సుల్తానాబాద్, సిర్గాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సంగారెడ్డి డిఎంహెచ్వో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రికార్డులను చెక్ చేసి రోగులకు మంచి వైద్యం అదేవిధంగా డాక్టర్లు,సిబ్బంది సహకరించాలని చెప్పారు. అనంతరం మున్సిపల్ ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో వైద్య సిబ్బందితో మాట్లాడారు. వచ్చే వానాకాలం సీజన్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. హాస్పిటల్ పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండే విధంగా శానిటైజేషన్ సిబ్బంది యాక్టివ్ గా పని చేయాలన్నారు.డిఎంహెచ్వో వెంట డాక్టర్లు ,హెల్త్ అసిస్టెంట్ జట్ల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పాకిస్థాన్‌లో లక్ష్యాలపై అఫ్గాన్ డ్రోన్ దాడులు.. సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత

- ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని అఫ్గానిస్థాన్ వెల్లడి
- బలోచిస్థాన్‌లోని పిషిన్ జిల్లా సరనాన్ ప్రాంతంపై దాడులు
- పాక్ వైమానిక దాడులకు ప్రతీకారంగానే చర్యలని అఫ్గాన్ ప్రకటన
- పలువురు ఇస్లామిక్ స్టేట్ సభ్యులు హతమైనట్లు అఫ్గాన్ వాదన
- నాలుగు డ్రోన్లను కూల్చివేశామని పాకిస్థాన్ సైన్యం వెల్లడి
- డ్రోన్ శకలాలు ప్రభుత్వ పాఠశాల సమీపంలో గుర్తించినట్లు ప్రకటన
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారన్న ఆరోపణలను ఖండించిన పాక్
- కవ్వింపు చర్యలు కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసిన రెండు దేశాలు

**అఫ్గానిస్థాన్ వెలుతురు జూలై 01:**

అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై అఫ్గానిస్థాన్ డ్రోన్ దాడులు నిర్వహించినట్లు ప్రకటించడంతో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. బలోచిస్థాన్‌లోని పిషిన్ జిల్లా సరనాన్ ప్రాంతంలో ఉన్న ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల సంయుక్త స్థావరంతో పాటు మరికొన్ని లక్ష్యాలపై కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ దాడుల్లో పలువురు ఇస్లామిక్ స్టేట్ సభ్యులు మరణించినట్లు కూడా ప్రకటించింది.అఫ్గానిస్థాన్ ప్రకటన ప్రకారం, తూర్పు



అఫ్గాన్‌లోని పలు ప్రాంతాలపై సోమవారం పాకిస్థాన్ సైన్యం చేపట్టిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకుంది. సరిహద్దు ప్రాంతాల్లో పౌరుల భద్రతను ప్రమాదంలోకి నెట్టేలా పాకిస్థాన్ వ్యవహరించిందని ఆరోపించిన అఫ్గాన్ ప్రభుత్వం, తమ భూభాగంపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. దేశ భద్రతకు ముప్పుగా మారిన ఏ లక్ష్యాన్నైనా నిర్దాక్షిణ్యంగా ఛేదిస్తామని, తమపై దాడులకు పాల్పడే ఉగ్రవాద స్థావరాలను ఎక్కడ ఉన్నా వదిలిపెట్టబోమని అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.అఫ్గానిస్థాన్ వాదన ప్రకారం, పాకిస్థాన్ భూభాగంలోని కొన్ని ప్రాంతాలను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు ఆశ్రయ కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నారు. అక్కడి నుంచే అఫ్గాన్ భూభాగంపై దాడులకు కుట్రలు పన్నుతున్నారని, ఈ నేపథ్యంలో ఉగ్రవాద స్థావరాలపైనే లక్షిత దాడులు చేపట్టినట్లు తెలిపింది. సాధారణ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించామని పేర్కొంది.మరోవైపు అఫ్గానిస్థాన్ ఆరోపణలను పాకిస్థాన్ సైన్యం పూర్తిగా ఖండించింది. అఫ్గానిస్థాన్ నుంచి వచ్చిన నాలుగు డ్రోన్లను తమ వైమానిక రక్షణ వ్యవస్థ విజయవంతంగా అడ్డుకుందని వెల్లడించింది. బలోచిస్థాన్‌లోని సరనాన్ ప్రాంతంలోని ఒక ప్రభుత్వ పాఠశాల సమీపంలో డ్రోన్ శకలాలు గుర్తించినట్లు తెలిపింది. డ్రోన్లను లక్ష్యానికి చేరకముందే కూల్చివేశామని, భద్రతా బలగాలు వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాయని పేర్కొంది.తాజా డ్రోన్ దాడుల్లో ఎంత మేర నష్టం జరిగిందనే విషయాన్ని పాకిస్థాన్ వెల్లడించలేదు. ప్రాణనష్టం జరిగిందా లేదా అనే అంశంపై కూడా అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అయితే అఫ్గానిస్థాన్ ప్రకటించినట్లుగా ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయన్న వాదనను పాక్ తోసిపుచ్చింది. డ్రోన్ దాడులపై అఫ్గాన్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, వాస్తవాలను వక్రీకరిస్తోందని ఆరోపించింది.ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు తమ భూభాగాన్ని వినియోగించుకుంటున్నారన్న అఫ్గానిస్థాన్ ఆరోపణలను కూడా పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఉగ్రవాద సంస్థకూ ఆశ్రయం కల్పించే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ సమాజం ముందు తమ దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే అఫ్గానిస్థాన్ ఇటువంటి ఆరోపణలు చేస్తోందని పేర్కొంది.అఫ్గాన్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రాంతీయ శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని పాక్ సైన్యం విమర్శించింది. ఇలాంటి కవ్వింపు చర్యలు కొనసాగితే తగిన రీతిలో ప్రతిస్పందిస్తామని, భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తాలిబన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.ఈ పరిణామాల నేపథ్యంలో అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దు వెంబడి భద్రతను రెండు దేశాలు మరింత కట్టుదిట్టం చేశాయి. కీలక సైనిక స్థావరాల వద్ద అప్రమత్తత పెంచడంతో పాటు నిఘాను మరింత ముమ్మరం చేసినట్లు సమాచారం. సరిహద్దు ప్రాంతాల్లో అదనపు బలగాలను కూడా మోహరించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఉగ్రవాద కార్యకలాపాలు, సరిహద్దు కాల్పులు, పరస్పర ఆరోపణలతో ఉద్రిక్తంగా ఉన్న ఇరు దేశాల మధ్య తాజా డ్రోన్ దాడులు పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చాయి. ఉగ్రవాదంపై పోరాటం పేరుతో పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న అఫ్గానిస్థాన్, పాకిస్థాన్‌లు ఇప్పుడు ప్రత్యక్ష సైనిక చర్యల దిశగా అడుగులు వేస్తుండటంపై అంతర్జాతీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పరిస్థితి అదుపులోకి రాకపోతే ప్రాంతీయ భద్రతపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇరాన్ అణు కార్యక్రమం ఆగకపోతే మళ్లీ దాడులు

- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హెచ్చరిక
- అవసరమైతే మరోసారి సైనిక చర్యకు సిద్ధమన్న ఇజ్రాయెల్
- అణ్వాయుధ సామర్థ్యం పెరగనివ్వబోమని స్పష్టీకరణ
- ఈ విషయంలో స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటామని వ్యాఖ్య
- ఇతర దేశాలపై ఆధారపడబోమంటూ పరోక్ష సంకేతాలు
- దౌత్య చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదని హెచ్చరిక
- దేశ భద్రతకు ముప్పు తెచ్చే చర్యలను అడ్డుకుంటామని స్పష్టం
- ఇరాన్‌కు అనుకూల ఒప్పందాలను అంగీకరించబోమన్న నెతన్యాహు
- దక్షిణ లెబనాన్‌లోని ఇజ్రాయెల్ ఆధీన ప్రాంతాల పర్యటన
- ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగే వరకు వెనక్కి రావద్దని దళాలకు ఆదేశం



**ఇరాన్ వెలుతురు జూలై 01:**

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ కోసం ఇరాన్‌తో అమెరికా చర్చలు జరిపేందుకు ప్రయత్నాలు సాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరోసారి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. టెహ్రాన్ అణు కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అవసరమైతే ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని పెంపొందించకుండా అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటుందని నెతన్యాహు తెలిపారు. ఇందుకోసం ఇతర దేశాలపై ఆధారపడబోమని పేర్కొంటూ పరోక్షంగా అమెరికాకు సంకేతాలు ఇచ్చారు. గతంలో ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యలు సరైనవేనని సమర్థించుకుంటూ, అవసరమైతే మూడోసారి కూడా దాడులు నిర్వహించే సామర్థ్యం తమ సైన్యానికి ఉందని చెప్పారు.ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయడానికి దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ, టెహ్రాన్ సహకరించకపోతే సైనిక చర్య తప్పదని నెతన్యాహు హెచ్చరించారు. తమ దేశ భద్రతకు ముప్పు కలిగించే ఎలాంటి పరిణామాలనైనా అడ్డుకుంటామని పునరుద్ఘాటించారు. ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగేందుకు అవకాశం కల్పించే ఒప్పందాలను ఇజ్రాయెల్ ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు నిలిపివేస్తేనే ఒప్పందం సాధ్యమని ఇరాన్ ప్రకటిస్తోంది. అయితే తుది ఒప్పందం కుదిరే వరకు ఇజ్రాయెల్ బలగాలు బీరుట్ ప్రాంతాన్ని విడిచిపెట్టబోవని నెతన్యాహు ఇప్పటికే వెల్లడించారు. ఈ నేపథ్యంలో మంగళవారం దక్షిణ లెబనాన్‌లోని ఇజ్రాయెల్ ఆధీన ప్రాంతాలను ఆయన సందర్శించి, ఇరాన్ నుంచి అణు ముప్పు పూర్తిగా తొలగిపోయే వరకు వెనక్కి తగ్గవద్దని సైనిక దళాలకు ఆదేశాలు జారీ చేశారు.

# మత్స్య డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుంది:మంత్రి వాకిటి శ్రీహరి

- రాష్ట్రంలో చేపల ఉత్పత్తి లో మీ సేవలను వినియోగించుకుంటాం మంత్రి వాకిటి శ్రీహరి
- మత్స్య శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రయత్నం: మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

మత్స్య శాఖ లో సమూల మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. బ్యాచిలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్(BFSc) విద్యార్థులు ఈ రోజు సచివాలయం లో మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. వెంటనే ఫిషరీస్ ఎండీ నిఖిలను పిలిపించి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ BFSc కోర్సు పూర్తి అయిన తర్వాత చేపల పరిశ్రమలో వీరిని ఎలా ఉపయోగించుకోవాలో ఒక నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 500 మందికి పైగా బి.ఎఫ్.ఎస్‌సి. (B.F.Sc.), 200 మందికి పైగా ఎం.ఎఫ్.ఎస్‌సి. (M.F.Sc.), 50 మందికి పైగా పీహెచ్.డి. (Ph.D.) ఫిషరీస్ పట్టభద్రులు తయారయ్యారని, అలాగే,




తెలంగాణకు చెందిన 60 మందికి పైగా విద్యార్థులు పెబ్బేరు ఫిషరీస్ కళాశాలతో పాటు భారతదేశంలోని ఇతర ఫిషరీస్ కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేశారని తెలిపారు.ప్రతీ ఏడాది దాదాపు 70 మంది విద్యార్థులు కోర్సు పూర్తయి బయటికి వస్తున్నారని వచ్చిన ప్రతి ఒక్కరికి మత్స్య శాఖ లో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి చేపల ఉత్పత్తి లో మీరే ఓ పదిమందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం తరపున ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.క్రీడా శాఖ, పాడి పరిశ్రమ, పశు సంవర్ధక, యువజన శాఖల్లో భారీ మార్పులు తీసుకొచ్చి సమూలంగా ప్రక్షాళన చేశామన్నారు. ఇప్పుడు అదేవిధంగా మత్స్య శాఖ లో కూడా మార్పులు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం జలాశయాలల్లో , చెరువులల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ కి 85 కోట్ల చేప పిల్లలు అవసరం ఉండగా 15 కోట్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని... మిగతా 70 కోట్ల చేప పిల్లలను పక్క రాష్ట్రం నుండి కొంటున్నామని తెలిపారు. ఈ చేప పిల్లల ఉత్పత్తి ని పెంచేందుకు మత్స్య కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. తద్వారా మనం ఖర్చు పెట్టే ప్రతి పైసా మన పిల్లలకే చెందుతుందని మంత్రి వెల్లడించారు. బయటి రాష్ట్రాల నుండి మనం చేపలను కొనకుండా చేపల సీడ్ మనదే ఉండాలని, ఉత్పత్తి కూడా మనదే ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందని.. వీరికి ప్రోత్సాహకాలు అందిస్తే మరింత ఉత్పత్తి పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో చేపల వంటకాన్ని చేర్చుతుండడంతో మత్స్య డిగ్రీ పూర్తి చేసిన యువతీ, యువకుల సేవలను ఎలా వినియోగించుకోవచ్చో ఒక నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ లో రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ విభాగల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఫిషరీస్ ఎండీ నిఖిల మంత్రి గారి దృష్టికి తేగా ఆయా పోస్టుల ఖాళీల వివరాలను సమర్పించాలని వారికి సూచించారు.

# బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత.. దిగువకు నీటి విడుదల

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గేట్లు తెరిచిన అధికారులు
- జులై ఒకటి నుంచి అక్టోబర్ 28 వరకు గేట్లు తెరిచి ఉంచనున్న నిర్ణయం
- గోదావరి దిగువ ప్రాంతాలకు కొనసాగనున్న నీటి ప్రవాహం
- మహారాష్ట్ర–తెలంగాణ అధికారుల సమక్షంలో గేట్ల ఎత్తివేత
- బాబ్లీ ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటి విడుదల ప్రారంభం
- ధర్మాబాద్ తాలూకాలోని ప్రాజెక్టు వద్ద ప్రక్రియ పూర్తి
- మొత్తం 14 గేట్లను పైకి ఎత్తిన అధికారులు
- రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల సమన్వయంతో చర్యలు
- సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే



నీటి విడుదల

**బాబ్లీ వెలుతురు జూలై 01:**

మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను బుధవారం అధికారులు ఎత్తివేసి ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని దిగువకు విడుదల చేశారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో ఈ ప్రక్రియ చేపట్టారు.నిర్మల్ జిల్లా ధర్మాబాద్ తాలూకా పరిధిలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టులోని మొత్తం 14 గేట్లను పైకి ఎత్తి నీటిని దిగువకు వదిలారు. దీంతో గోదావరి దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం కొనసాగనుంది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జులై ఒకటి నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీ ప్రాజెక్టు గేట్లను తెరిచి ఉంచనున్నారు. ఈ కాలంలో ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయకుండా దిగువకు విడుదల చేసేలా నిబంధనలు అమలు చేయనున్నారు. రెండు రాష్ట్రాల అధికారులు పరస్పర సమన్వయంతో ఈ ప్రక్రియను నిర్వహించారు.

# కృష్ణా డెల్టాకు సాగునీటి విడుదల

- ప్రకాశం బ్యారేజి వద్ద శాస్త్రోక్తంగా పూజలు
- నీటిని వదిలిన కలెక్టర్ లక్ష్మి షా
- రైతుల ముఖాల్లో ఆనందం!
- ఏరువాక పౌర్ణమి తర్వాత నీటి విడుదల
- 13 లక్షల ఎకరాలకు ప్రయోజనం
- సమృద్ధిగా పంటలు పండుతాయని ఆశాభావం

**విజయవాడ వెలుతురు జూలై 01:**

కృష్ణా డెల్టా పరిధిలోని రైతాంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. అనుకున్న సమయానికి, ముందుగా ప్రకటించిన ఖచ్చితమైన విరామ షెడ్యూల్ ప్రకారమే కృష్ణా డెల్టా సాగు భూములకు ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. విజయవాడలోని చారిత్రాత్మక ప్రకాశం బ్యారేజి నుంచి తూర్పు డెల్టా ప్రధాన కాలువకు నీటిని విడుదల చేయడంతో కృష్ణా డెల్టా పరిధిలో జలకళ సంతరించుకుంది. ఈ ఘట్టంతో డెల్టా పరిధిలోని లక్షలాది మంది రైతుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. సాగునీరు సకాలంలో విడుదల కావడంతో ప్రస్తుత పంట సీజన్ పనులు ఊపందుకోనున్నాయి.కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసే ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారికంగా ప్రారంభించారు. ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుగా కృష్ణా నదికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణమ్మకు సాంప్రదాయబద్ధంగా సారె సమర్పించి నమస్కరించారు. ఆ తర్వాత కలెక్టర్ లక్ష్మీశ బ్యారేజి వద్ద ఏర్పాటు చేసిన స్విచ్ ఆన్ చేసి తూర్పు డెల్టా ప్రధాన కాల్వకు ప్రాథమికంగా 3,200 క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేశారు. ఈ అద్భుతమైన జల దృశ్యాన్ని చూసి అక్కడ ఉన్న అధికారులు, రైతు సంఘాల నేతలు ఆనందం వ్యక్తం చేశారు.నీటి విడుదల అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడారు. రైతులు ఎంతో పవిత్రంగా భావించే ఏరువాక పౌర్ణమి వేడుకలను ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంతో, ఘనంగా జరుపుకున్నామని ఆయన గుర్తుచేశారు. ఆ శుభసమయం ముగిసిన వెంటనే ఇలా కృష్ణా డెల్టా పరిధిలోని పొలాలకు సాగునీటిని విడుదల చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ఈ రోజు ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి విజయవంతంగా నీటిని విడుదల చేశామని కలెక్టర్ వివరించారు.ఈ నీటి విడుదల వల్ల కృష్ణా డెల్టా పరిధిలో ఉన్న సుమారు 13 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు భూములకు అవసరమైన నీరు అందుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కృష్ణా బ్యారేజీ నుంచి ప్రకాశం బ్యారేజీకి నీరు నిరంతరాయంగా ప్రవహిస్తోందని చెప్పారు. అన్నదాతల ముఖాల్లో నిజమైన ఆనందాన్ని నింపడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నీటి విడుదలతో పాటుగా ఎంతో ప్రతిష్టాత్మకమైన 'జలధార–జలహారతి' కార్యక్రమాన్ని కూడా తాము అధికారికంగా ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కృష్ణా నదీ జలాల సహకారంతో ఈ ఏడాది డెల్టా ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండుతాయని, రైతులు ఆర్థికంగా స్థిరపడతారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాగునీటి సంఘాల వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయానికి, సాగునీటి రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కృష్ణా డెల్టా పరిధిలోని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పుష్కలంగా పంటలు పండించాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 440 కోట్ల రూపాయల భారీ నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ నిధులతో సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణతో పాటు, ఎక్కడికక్కడ పూడికలు తీసి పంట కాల్వలకు అవసరమైన మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశామని ఆళ్ల గోపాలకృష్ణ స్పష్టం చేశారు.ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఈ ప్రతిష్టాత్మక నీటి విడుదల కార్యక్రమానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఉన్నందున మంత్రి రామానాయుడు ఈ కార్యక్రమానికి నేరుగా రాలేకపోయారని సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ సభకు వివరించారు. మంత్రి రాకపోయినప్పటికీ, ఆయన ఆదేశాల మేరకు జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ రాంబాబుతో పాటు ఇతర ఉన్నతాధికారులు బ్యారేజి వద్దే ఉండి నీటి విడుదల పనులను దగ్గరుండి పర్యవేక్షించారని తెలిపారు.ఈ జలాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల పండగైన ఏరువాక పౌర్ణమిని అందరం ఎంతో వైభవంగా జరుపుకున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అండగా ఉంటూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద పెట్టుబడి సాయానికి సంబంధించిన నిధులను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడల్లా తన దూరదృష్టితో రైతులకు మేలు చేస్తారని కొనియాడారు. నాడు ఆయన గోదావరి నది అదనపు జలాలను కృష్ణా డెల్టాకు తరలించేందుకు (పట్టిసీమ ద్వారా) చేసిన అద్భుతమైన కృషి, ఇప్పుడు ఈ కరవు సమయంలో రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆమె అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే రైతుల సంక్షేమం, ఉన్న నీటి వనరుల సమర్థవంతమైన వినియోగంపైనే ప్రత్యేక దృష్టి సారించిందని గద్దె అనురాధ స్పష్టం చేశారు. నదులలో నీటి లభ్యత ఎక్కువగా ఉన్నా, లేదా తక్కువగా ఉన్నా.. ఆయా పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఏయే పంటలు వేయాలో శాస్త్రీయంగా నిర్ణయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాలువల ద్వారా వదిలిన నీరు కేవలం పైప్రాంతాలకే పరిమితం కాకుండా, ప్రతి కాలువ చివరి భూములకు (టెయిల్–ఎండ్) సైతం కచ్చితంగా చేరేలా రైతులతో కలిసి పటిష్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా పూర్తి అంకితభావంతో అమలు చేస్తుందని చెబుతూ.. రైతులందరూ ఈ నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.



# ప్రభుత్వం మారితేనే దొంగలకు శిక్ష

- అయోధ్య విరాళాల చోరీపై కేజ్రీవాల్
- యూపీ ఎమ్మెల్యే అనిల్ సంచలన వ్యాఖ్యలు
- బీజేపీకి రాముడిపై నిజమైన భక్తి లేదు
- అధికారం, డబ్బు కోసమే సనాతనం
- రామమందిరం పేరిట ఓట్ల వేట
- 42 సార్లు ఓట్లు అడిగిన అమిత్ షా..
- ప్రాణ ప్రతిష్ఠ అయ్యాక అయోధ్య వెళ్లారా?
- అమిత్ షా పర్యటనపై కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు

**ఢిల్లీ వెలుతురు జూలై 01:**

అయోధ్యలోని పవిత్ర శ్రీరామజన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకలు, విరాళాల చోరీ వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ భారీ నిధుల దుర్వినియోగంపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాముడి సొమ్మును దోచుకున్న దొంగలకు కఠినమైన శిక్ష పడాలన్నా, ఈ అవినీతి అంతం కావాలన్నా దేశంలో ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాముడిని నమ్ముకున్న ప్రతి భక్తుడు ఈ ప్రభుత్వ మార్పు కోసం నడుం బిగించాలని, అప్పుడే ఆలయాలకు రక్షణ ఉంటుందని కేజ్రీవాల్ పిలుపు నిచ్చారు.భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులకు రాముడిపై అసలైన భక్తి, గౌరవం ఏమాత్రం లేవని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నిజంగా వారికి రాముడిపై కాస్తో కూస్తో అభిమానమే ఉంటే.. ఆ దేవుడి ఆలయ విరాళాల లెక్కింపులోనే ఇంత పెద్ద దొంగతనం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు. ఆ శ్రీరాముడి దయ వల్లే తాము కేంద్రంలోనూ, దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చామన్న కృతజ్ఞత కూడా ఆ పార్టీ నేతలకు లేకపోవడం విచారకరమన్నారు. అయోధ్య నిధుల అవినీతి వల్ల దేశంలోని ప్రతి హిందువు మనోభావాలు దెబ్బతిన్నాయని, తీవ్ర మనస్తాపానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కేవలం ఓట్లు, సీట్లు, డబ్బు కోసమే సనాతన ధర్మాన్ని వాడుకుంటోందని.. ప్రజలకు ఉచిత తీర్థయాత్రలు చేయిస్తూ, నిధుల దుర్వినియోగం లేని అవినీతి రహిత పాలన అందిస్తున్న ఆప్ మాత్రమే నిజమైన సనాతన పార్టీ అని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.విలేకరుల సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను టార్గెట్ చేస్తూ కేజ్రీవాల్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో అత్యంత వైభవంగా రామమందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగి దాదాపు రెండున్నరేళ్లు గడుస్తున్నా.. దేశ హోంమంత్రిగా ఉన్న అమిత్ షా ఇప్పటివరకు కనీసం ఒక్కసారి కూడా అయోధ్య రామాలయాన్ని ఎందుకు సందర్శించలేదని నిలదీశారు. ఎన్నికల ప్రచారాలలో, వివిధ ఇంటర్వ్యూలలో 42 సార్లకు పైగా రామమందిరం అంశాన్ని ప్రస్తావించి ఓట్లు అడిగిన అమిత్ షాకు.. రాముడి పేరుతో రాజకీయం చేయడానికి సమయం దొరుకుతుంది కానీ, స్వయంగా వెళ్లి ఆ స్వామిని దర్శించుకోవడానికి సమయం దొరకదా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆయనకు రాముడి ఆశీస్సులు అవసరం లేదా అని ప్రశ్నిస్తూ.. ఇప్పటికైనా అమిత్ షా అయోధ్యకు వెళ్లి రాముడిని దర్శించుకోవాలని కోరారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా అయోధ్య పర్యటనలకు సంబంధించిన వివరాల కోసం తాను ఇంటర్నెట్‌లో విస్తృతంగా శోధించానని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అంతేకాకుండా, దీనిపై స్పష్టత కోసం తాను స్వయంగా 'చాట్ జెపిటి' వంటి ఆధునిక ఏఐ సాంకేతికతను కూడా అడిగి తెలుసుకున్నానని, పలువురు సీనియర్ జర్నలిస్టులతో కూడా మాట్లాడానని వెల్లడించారు. అయితే ఎక్కడా కూడా ప్రాణ ప్రతిష్ఠ తర్వాత అమిత్ షా ఆలయానికి వెళ్లినట్లు ఆధారాలు లేవని, కేవలం 42 సార్లు దాన్ని ఎన్నికల ప్రసంగాల్లో వాడుకున్న సమాచారం మాత్రమే లభ్యమైందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాముడిని కేవలం ఓట్ల యంత్రంగా భావించకుండా దేవుడిగా గౌరవించాలని హితవు పలికారు.ఈ రాజకీయ ఆరోపణల నడుమ, అయోధ్య ఆలయ నిధుల దొంగతనం కేసులో అరెస్ట్ అయిన నిందితులపై చట్టపరమైన చర్యలు ముమ్మరమయ్యాయి. ఈ విరాళాల దుర్వినియోగం వ్యవహారంపై ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పోలీసులు ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేసి నిందితులను స్థానిక న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఆలయానికి వచ్చిన భక్తుల నగదు కానుకలను పక్కదారి పట్టించారనే బలమైన ఆధారాలను పరిశీలించిన గౌరవ కోర్టు.. సోమవారం నాడు నిందితులందరికీ 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ (రిమాండ్) విధిస్తూ సంచలన




తీర్పు ఇచ్చింది. దీంతో పోలీసులు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం జైలుకు తరలించారు.ఆలయ నిధుల అపహరణపై ఉత్తరప్రదేశ్ అధికార పక్షానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే అనిల్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారాయి. రాముడి సొమ్మును అన్యాయంగా ఆశించి దొంగతనాలకు పాల్పడిన వారు చట్టం నుంచి ఒకవేళ తప్పించుకున్నా.. ఆ భగవంతుడి ఉగ్రరూపం నుండి ఏమాత్రం తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఆ దేవుడి సొమ్ము తిన్నవారికి భయంకరమైన 'క్యాన్సర్' వ్యాధి వస్తుందని, వారు సమాజంలో అత్యంత బాధాకరమైన మరణాన్ని అనుభవిస్తారని శాపనార్థాలు పెట్టారు. ఈ అవినీతిపరులపై ప్రభుత్వం చట్ట ప్రకారం కఠిన చర్యలు ఎలాగో తీసుకుంటుందని, కానీ దైవశిక్ష మాత్రం చాలా ఘోరంగా ఉంటుందని.. వారు అనుభవించే నరకయాతనను వారి తదుపరి ఏడు తరాల వరకు గుర్తుపెట్టుకుంటారని ఎమ్మెల్యే అనిల్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై ఫిర్యాదులు రావడంతో, ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం గత జూన్ 13వ తేదీన ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ 'సిట్' అధికారులు రంగంలోకి దిగి ఆలయ నిధుల నిర్వహణ, బ్యాంక్ ఖాతాలు, లెక్కింపు ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దర్యాప్తులో నిధుల చోరీకి సంబంధించి పక్కా ఆధారాలు లభించడంతో.. ఇప్పటివరకు ఈ కేసులో వేర్వేరు ప్రాంతాలకు చెందిన 8 మంది నిందితులను సిట్ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఈ కేసులో మరిన్ని లింకులను వెలికితీసేందుకు విచారణను మరింత వేగవంతం చేశారు.పోలీసులు, సిట్ అధికారులు ఈ కేసులో ఎనిమిది మందిని అరెస్ట్ చేసినప్పటికీ, విపక్షాలు మాత్రం ఈ దర్యాప్తు తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఆలయ నిధుల లెక్కింపులో ఉన్న కేవలం తక్కువ స్థాయి, చిన్న స్థాయి తాత్కాలిక ఉద్యోగులను మాత్రమే బలిపశువులను చేసి పోలీసులు చేతులు దులుపుకుంటున్నారని కాంగ్రెస్, ఆప్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. ఇంత పెద్ద మొత్తంలో విరాళాల సొమ్ము పక్కదారి పడుతుంటే ఆలయ ట్రస్టులోని పెద్దలకు, ఉన్నతాధికారులకు తెలియకుండా ఎలా జరుగుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ స్కామ్ వెనుక ఉన్న అసలైన సూత్రధారులు, పెద్ద తలకాయలు ఇంకా బయట స్వేచ్ఛగానే తిరుగుతున్నారని.. వారిని కూడా తక్షణమే విచారించి అదుపులోకి తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆదాయ సమీకరణపై సీఎం రేవంత్

## ఫోకస్.. శాఖలకు కీలక ఆదేశాలు

- బడ్జెట్ లక్ష్యాల సాధనకు ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి
- హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయం పెంచాలని సూచన

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలంటే ఆదాయ సమీకరణపై అన్ని శాఖలు అత్యంత సీరియస్‌గా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA),తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (TGIIC) ఆదాయ వనరులను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్, మైనింగ్‌తో పాటు ఇతర





శాఖల్లో కూడా ఎలాంటి ఆదాయ లీకేజీలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆదాయ సమీకరణపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక చేజింగ్ సెల్ ఏర్పాటు చేసి, లక్ష్యాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. శాఖల పనితీరు ఆశించిన స్థాయికి చేరుకోవాలంటే ఆయా విభాగాల సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కృత్రిమ మేధ (AI) సాంకేతికతను వినియోగించి లబ్ధిదారుల జాబితాను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (DBT) వ్యవస్థకు అనుసంధానం చేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రాధాన్య క్రమంలో బడ్జెట్ కేటాయింపులు చేయాలని, భూసేకరణను తొలి ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఊహాజనిత అంచనాలపై కాకుండా వాస్తవిక పరిస్థితులను ఆధారంగా చేసుకుని బడ్జెట్‌ను రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, ఆదాయం పెంపు దిశగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# "రైతు భరోసా" వాగ్దానం నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ మహిళా కాంగ్రెస్ కృతజ్ఞతలు

- పాలాభిషేకంతో అభిమానం చాటిన మహిళా కాంగ్రెస్

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన ప్రధాన హామీ "రైతు భరోసా" పథకాన్ని అమలు చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష్యురాలు జ్యోతి భీమ్ భరత్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రవెల్లి స్వర్ణ గారి పిలుపు మేరకు, ఈరోజు గాంధీ భవన్‌లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, మహిళా రైతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీజ్యోతి భీమ్ భరత్ గారు రాష్ట్ర మహిళా రైతాంగం తరపున ముఖ్యమంత్రి






గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి మహిళా నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ గారు మాట్లాడుతూ: "కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అన్నదాతల పక్షానే నిలుస్తుందనీ ఉద్ఘాటించారు.. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందనీ గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'రైతు భరోసా' పథకాన్ని అమలులోకి తెచ్చి రాష్ట్రంలోని ప్రతి రైతు సగర్వంగా వ్యవసాయం చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి గారు చర్యలు తీసుకున్నారనీ చెప్పారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ విజయం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి రైతు గర్వించదగ్గ విషయం అన్నారు.ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. రైతులే కాకుండా మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం గారు కట్టుబడి ఉన్నారనీ. భవిష్యత్తులో అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉందనీ ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాళ్లు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షురాళ్లు, మండల, బ్లాక్ స్థాయి మహిళా నాయకురాళ్లు, పెద్ద సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి భరోస గా నిలిచిన చిలువేరు సమ్మయ్య గౌడ్

**కేసముద్రం వెలుతురు జూలై 01:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీ 15వ వార్డుకు చెందిన రామిళ్ల ఉపేంద్ర (48) కొంతకాలంగా క్యాన్సర్‌తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆమెను కాపాడేందుకు కుటుంబ సభ్యులు ఎన్నో ఆసుపత్రులు తిరుగుతూ, లక్షల రూపాయలు వెచ్చించి చికిత్స అందించినప్పటికీ, చివరకు ఆమె మృతిచెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఉపేంద్ర మృతితో భర్త ఐలయ్య, కుమారుడు రాజు, కుమార్తె మహేశ్వరి దిక్కుతోచని పరిస్థితిలో మిగిలారు. అంతేకాకుండా, ఆమెతో కలిసి జీవిస్తున్న దివ్యాంగురాలైన చెల్లెలు కూడా తనకు అండగా ఉన్న అక్కను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురైంది. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.ఈ విషయం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు , మాజీ ఉపసర్పంచ్



పోలేపాక నాగరాజు, స్థానిక కౌన్సిలర్ సునీతాబధ్యా నాయక్ గారు విషయం తెలియజేసి భీద కుటుంబానికి సహాయం చెయ్యాలని సమ్మిగౌడ్ కి తెలియజేయగా వెంటనే చిలువేరు సమ్మయ్య గౌడ్ మానవత్వంతో స్పందించారు... సమ్మిగౌడ్ గారు అందుబాటులో లేకపోయినప్పటికీ, తన ప్రతినిధుల ద్వారా బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేసి, కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా పోలేపాక నాగరాజు మాట్లాడుతూ "చిలువేరు సమ్మయ్య గౌడ్ పేదల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. సేవనే పరమావధిగా భావిస్తూ ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. మానవత్వమే ఆయనకు నిజమైన గుర్తింపు" అని కొనియాడారు.నిరుపేదల కోసం సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సునీతా భద్రు నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోలేపాక నాగరాజు, డాక్టర్ ఏకాంతం, సిపిఐఎంల్ (న్యూ డెమోక్రసీ )శివారపు శ్రీధర్, అంగోత్ మంగీలాల్, AISF యువనాయకులు సాయి చరణ్, చంద్రమౌళి, రమేష్, బాలాచారి, అశోక్, విజయ్, యాకబ్రం, సుదర్శన్, వెంకన్న, హనుమంతు తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు ఏర్పాటుపై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులను సంప్రదించకుండానే నియామకాలను ఖరారు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కొండా సురేఖను సైతం సంప్రదించలేదనే ఆరోపణల మధ్య మరింత ముదిరిన వివాదం తమకు తెలియకుండానే ఏకపక్షంగా నియామకాలు జరిగాయని తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యూఢిల్లీలోని పార్టీ




హైకమాండ్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం ట్రస్ట్ బోర్డులో వినోద్ వెంకట స్వామిని చేర్చడంతో, ఇప్పటికే వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి ఉండగా, ఆయన కొడుకు ఎంపీ అవ్వగా మళ్లీ ట్రస్ట్ బోర్డులో స్థానం ఎలా కల్పించారని కాంగ్రెస్ నాయకుల అసంతృప్తి మరోవైపు నటుడు చిరంజీవి భార్య కొణిదెల సురేఖను చేర్చడంతో ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం ఉన్న ఆమెకు స్థానం కల్పించారని తీవ్ర విమర్శలు మాజీ బీఆర్ఎస్ ఎంపీ సోదరుడు సత్యనారాయణ రెడ్డిని ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా నియమించడం మరో వివాదం ఈ వివాదాన్ని వెంటనే పరిష్కరించకపోతే, పెద్ద రాజకీయ సంక్షోభంగా మారవచ్చని కాంగ్రెస్ వర్గాల ఆందోళన.

# బీజేపీ అధికారమే లక్ష్యంగా కార్యాచరణ

- ఘట్‌కేసర్‌లో రాష్ట్ర కార్యవర్గం
- అధికారానికి బ్లూప్రింట్ సిద్ధం
- నితిన్ నవీన్ చేతులపై సన్మానం

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

హైదరాబాద్ ఘట్‌కేసర్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ముగిసింది. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ రూపొందించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బ్లూప్రింట్, మార్గదర్శకాలను సమావేశంలో ఖరారు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జులు



హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిని నితిన్ నవీన్ చేతుల మీదుగా సన్మానించారు. పార్టీ కోసం కష్టపడుతున్న సాధారణ కార్యకర్తలకు బీజేపీలో గుర్తింపు లభిస్తుందని, ఈ సన్మానం తనకు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# 2 నుండి 3 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు రైతుభరోసా నిధుల విడుదల

- రెండో విడతలో 10.68 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,590.02 కోట్లు జమ
- ఇప్పటివరకు మొత్తం 54.96 లక్షల మంది రైతులకు రూ.4,072.04 కోట్ల రైతుభరోసా సాయం – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, వెలుతురు జూలై 1:**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం కింద రెండో విడతలో 3 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో నేడు రూ.1,590.02 కోట్లను నేరుగా జమ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత & జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 10.68 లక్షల మంది రైతులు, 26.50 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించిన రైతుభరోసా సాయాన్ని పొందారని మంత్రి తెలిపారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విడతల వారీగా రైతుభరోసా నిధులను విడుదల చేస్తున్నామని చెప్పారు. నిన్న మొదటి దశలో 2 ఎకరాల వరకు భూమి కలిగిన 44.27 లక్షల మంది రైతులకు, 2482.02 కోట్ల నిధులు విడుదల చేయగా, బుధవారం రోజున 2 నుండి 3 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా.



# తెల్ల కోటులో సేవాతత్వం – డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చూపిన మార్గం

ఒక వైద్యుడు రోగిని నయం చేయగలడు. ఒక గొప్ప వైద్యుడు సమాజాన్ని ఆరోగ్యవంతం చేయగలడు. కానీ వైద్య వృత్తిని మానవసేవకు ప్రతీకగా నిలబెట్టిన వ్యక్తులు మాత్రం చరిత్రలో అరుదుగా కనిపిస్తారు. అలాంటి అరుదైన మహనీయుల్లో డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ పేరు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. వైద్యం ఆయనకు వృత్తి మాత్రమే కాదు; అది మనిషి బాధను తన బాధగా భావించే జీవన తత్వం. అందుకే ఆయన జన్మదినమైన జూలై 1ను దేశం జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవడం కేవలం ఒక సంప్రదాయం కాదు—సేవకు సమాజం అర్పించే గౌరవం.ప్రపంచంలో ఎన్నో వృత్తులు ఉన్నాయి. కానీ ఒక మనిషి ప్రాణాన్ని కాపాడే అవకాశం ప్రతి వృత్తికి ఉండదు. వైద్య వృత్తికి మాత్రం ఆ అదృష్టం ఉంది. అదే సమయంలో ఆ బాధ్యత కూడా అత్యంత గొప్పది. ఒక వైద్యుడి చేతిలో మందులు మాత్రమే ఉండవు; ఒక కుటుంబం ఆశ, ఒక తల్లి కన్నీరు, ఒక చిన్నారి భవిష్యత్తు, ఒక వృద్ధుడి చివరి ఆశ కూడా ఉంటాయి. అలాంటి బాధ్యతను జీవితాంతం అత్యంత నిబద్ధతతో నిర్వర్తించిన వ్యక్తే బిధాన్ చంద్ర రాయ్.1882 జూలై 1న బీహార్‌లోని పాట్నాలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సేవాభావాన్ని అలవర్చుకున్నారు. వైద్య విద్య కోసం ఇంగ్లాండ్ వెళ్లినప్పుడు అనేక ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన MRCP, FRCS అర్హతలను సాధించి భారతదేశానికి తిరిగి వచ్చారు. విదేశాల్లో సౌకర్యవంతమైన జీవితాన్ని ఎంచుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, తన దేశ ప్రజలకు సేవ చేయడానికే ఆయన జీవితాన్ని అంకితం చేశారు.వైద్యుడిగా ఆయన సంపాదించింది కీర్తి మాత్రమే కాదు, ప్రజల విశ్వాసం. ఆయనను కలిసిన రోగులు ఒక మంచి వైద్యుడిని మాత్రమే కాదు, ఓదార్పునిచ్చే మనిషిని కూడా చూశారు. వ్యాధిని మాత్రమే కాదు, రోగి మనస్థితిని కూడా అర్థం చేసుకోవాలనే భావన ఆయన వైద్య విధానంలో కనిపించేది. ఆరోగ్య సేవల్లో మానవీయతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది.అయితే బిధాన్ చంద్ర రాయ్ వ్యక్తిత్వం వైద్య రంగానికే పరిమితం కాలేదు. స్వాతంత్ర్యానంతరం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన పరిపాలనలో కూడా అభివృద్ధి, ప్రణాళిక, ప్రజాసేవలకు సమాన ప్రాధాన్యం ఇచ్చారు. శరణార్థుల పునరావాసం నుంచి పట్టణాభివృద్ధి వరకు అనేక రంగాల్లో దూరదృష్టితో పనిచేశారు. దుర్గాపూర్, కల్యాణి, బిధాన్‌నగర్ వంటి ఆధునిక నగరాల అభివృద్ధికి ఆయన ఆలోచనలు పునాది వేశాయి.వైద్యం, విద్య, పట్టణ ప్రణాళిక, ప్రజా పరిపాలన—ఈ నాలుగు రంగాల్లోనూ ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. అధికారాన్ని పదవిగా కాకుండా బాధ్యతగా చూడటం ఆయన నాయకత్వంలోని గొప్ప లక్షణం. అందుకే ఆయనను ప్రజలు రాజకీయ నాయకుడిగా కంటే సేవాభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా గుర్తుంచుకున్నారు.భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఆయనకు లభించడం యాదృచ్ఛికం కాదు. అది ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవం కంటే, సేవా విలువలకు సమాజం ఇచ్చిన గుర్తింపు. ఆయన జీవితంలో అత్యంత విశేషమైన విషయం ఏమిటంటే—జన్మించిన రోజునే, అనేక దశాబ్దాల తర్వాత అదే తేదీన ఆయన ఈ లోకాన్ని విడిచిపెట్టడం. ఒక జీవితం పూర్తిగా సేవకే అంకితమై, అదే రోజున చరిత్రలో శాశ్వతమవడం అరుదైన సంఘటన.ఇప్పటి వైద్య రంగం ఎన్నో సాంకేతిక అద్భుతాలను చూసింది. కృత్రిమ మేధస్సు, రోబోటిక్ శస్త్రచికిత్సలు, డిజిటల్ నిర్ధారణ, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. కానీ ఎంత సాంకేతికత పెరిగినా, రోగి చేతిని పట్టుకొని ధైర్యం చెప్పే వైద్యుడిని ఏ యంత్రం భర్తీ చేయలేదు. అదే బిధాన్ చంద్ర రాయ్ జీవితం మనకు నేర్పిన గొప్ప సత్యం. వైద్యంలో సాంకేతికత అవసరం; కానీ సేవాభావమే ఆ వృత్తికి ప్రాణం.కరోనా మహమ్మారి తర్వాత వైద్యుల పట్ల సమాజంలో గౌరవం మరింత పెరిగింది. అదే సమయంలో వైద్య వృత్తిపై ఒత్తిళ్లు, వాణిజ్యీకరణ, వైద్యులపై దాడులు, రోగి–వైద్యుడి మధ్య విశ్వాస సంక్షోభం వంటి సమస్యలు కూడా పెరిగాయి. ఇలాంటి సమయంలో బిధాన్ చంద్ర రాయ్ వంటి మహనీయుల జీవితాలను మరోసారి గుర్తు చేసుకోవడం అవసరం. ఎందుకంటే ఆయన చెప్పింది మాటల్లో కాదు—జీవితంలో. వైద్యం అంటే కేవలం చికిత్స కాదు; అది నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత.

ఒక దేశం అభివృద్ధిని రోడ్లు, భవనాలు, పరిశ్రమలు మాత్రమే నిర్ణయించవు. ఆరోగ్యవంతమైన పౌరులు, సేవాభావంతో పనిచేసే వైద్యులు, ప్రజలపై బాధ్యత కలిగిన ఆరోగ్య వ్యవస్థ కూడా అంతే కీలకం. అలాంటి సమాజాన్ని నిర్మించాలంటే వైద్య విద్యలో నైపుణ్యంతో పాటు మానవీయ విలువలకు కూడా సమాన స్థానం ఇవ్వాలి. అదే బిధాన్ చంద్ర రాయ్ జీవిత సందేశం.జూలై 1 ప్రతి ఏడాది క్యాలెండర్‌లో ఒక తేదీగా వస్తుంది. కానీ అది కేవలం ఒక స్మారక దినం కాదు. తెల్ల కోటు ధరించిన ప్రతి వైద్యుడి వెనుక ఉన్న బాధ్యతను గుర్తు చేసే సందర్భం. ప్రాణాలను కాపాడే చేతులను గౌరవించే రోజు. సేవకు వృత్తి అనే హద్దులు ఉండవని, ఒక మనిషి తన జీవితంతోనే దేశానికి దిశానిర్దేశం చేయగలడని నిరూపించిన మహనీయుడికి సమాజం నివాళి అర్పించే రోజు.



**చిటికెన కిరణ్ కుమార్**
**ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు,**
**సెల్ 9490841284**

## ధరణి, భూ భారతి పోర్టల్ లలో అక్రమాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు

- **బాధ్యుల గుర్తింపు, కఠిన చర్యలు, నివారణ చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

ధరణి, భూ భారతి పోర్టల్లలో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ తెలిపారు. ఈ అంశంపై బుధవారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.ధరణి పోర్టల్‌పై కొనసాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ పురోగతిపై జరిగిన సమీక్షలో కొన్ని ఆందోళనకర అంశాలు మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు లోకేష్ కుమార్ తెలిపారు. ధరణి పోర్టల్ సిస్టమ్ నిర్మాణంలో సహజసిద్ధమైన భద్రతా లోపాలు ఉన్నాయని, వాటిని కొందరు అక్రమ శక్తులు దుర్వినియోగం చేసి కొన్ని మాడ్యూళ్ల ద్వారా అనధికారిక ఎంట్రీలు చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు.అలాగే National Informatics Centre రూపొందించిన భూ భారతి పోర్టల్ కూడా ధరణి ఆధారిత సాంకేతిక నిర్మాణాన్ని అనుసరించడం వల్ల అదే తరహా లోపాలకు గురయ్యే అవకాశం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆనాడు ధరణి పోర్టల్ ద్వారా మాడ్యూల్స్ రూపొందించిన వ్యక్తులే దీని వెనుక ఉన్నట్లుగా ప్రభుత్వం అనుమానిస్తుంది. ఈ నేపథ్యంలో బాధ్యులను గుర్తించడం, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ప్రారంభించడం, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు సూచించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని వెల్లడించారు.ఈ కమిటీలో సభ్యులుగా:

శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ – కలెక్టర్, మేడ్చల్–మల్కాజిగిరి

శ్రీ ప్రతీక్ జైన్ (ప్రతీక్ జైన్), ఐఏఎస్ – కలెక్టర్, సంగారెడ్డి

శ్రీ అనుదీప్ దురిశెట్టి, ఐఏఎస్ – సంయుక్త కార్యదర్శి, ఐటీ & కమ్యూనికేషన్స్ శాఖ

శ్రీ హర్ష వర్ధన్, ఐపీఎస్ – తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

శ్రీ అపూర్వ్ చౌహాన్, ఐఏఎస్ – ప్రాజెక్ట్ డైరెక్టర్, సీఎంఆర్ఓ

శ్రీ మంద మకరంద్, ఐఏఎస్ – ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటీడీఏ, ఉట్నూర్

శ్రీ ఏ. సంపత్ – డీఎస్పీ, తెలంగాణ సీఐబీ, సైబర్ క్రైమ్స్

శ్రీమతి ఎం. సుభాషిణి – డీఐజీ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖ

శ్రీ ఏ. శ్రీనివాస సుబ్బారావు – సీనియర్ డైరెక్టర్ (ఐటీ), ఎన్ఐసీ

మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు, National Informatics Centre పూర్తిగా కొత్తగా, అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సరికొత్త సిస్టమ్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేయాలని సూచించినట్లు తెలిపారు.

ఈ కమిటీ 15 రోజుల్లోగా ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించనుందని, ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని లోకేష్ కుమార్ పేర్కొన్నారు. భూముల రికార్డుల భద్రత, సమగ్రత, పారదర్శకత విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని స్పష్టం చేశారు.

## “నీకు నీవే ధై”




మిత్రమా...
నీ నవ్వే చెప్తుతుంది...
అ నవ్వువెనుక దాగిన బాధలు!..
నిజాలను చెప్పలేక...
బాధలను బయట పెట్టలేక...
నవ్వులో వెళ్లబుచ్చు తున్నావు!...
నీలో ఎన్నో సంఘటనలు...
నిత్యం సంఘర్షించుతున్నాయి...
మనసును ఊపేసి మాటను చంపేసి!..
వికృత పరివర్తన నవ్వు బయటికి వచ్చింది!...
నిశిత నిశితంగా మనసు చొచ్చుకొని...
ఓ దార్శనికత నవ్వు వస్తుంది!..
నిజాలను వెలికి తీయడానికి నవ్వే...
స్పర్శతో మీటితే చాలు..
బాధలు బయట పడుతాయి...
లోతైనా మాటల సారాన్ని బట్టి...
అంచనావేయవచ్చు...
అధికారన్నికి అన్యాయాన్నికి...
తలవంచని తత్వం!...
నిత్య జీవితంలో ఏదో లోపం...
కళ్ళలో నిరాశావాదం చుట్టేసింది!...
ఊహల విహారంలో నీట్టూర్పుల సెగలే...
ఇప్పుడు నీలో అన్నీ రణరంగాలే!..
అనుకున్న భద్రత ఛిద్రమవుతుంది!..
ఏదో తెలియని ప్రమాదం చుట్టేసింది!..
లోపలే కుసించుకుపోతున్నావు...
నీ స్వేచ్ఛను బంధించారు!..
నీశ్వాసను లాగేసుకున్నారు!..
గలగలా నవ్వులు కరువైనవి!...
గాయపడిన మనసు కదిలిపోయింది...
బరువెక్కిన గుండె పరుగుపెట్టింది...
ఎవడో స్వార్థపరుడు వేసిన గాలాన్నికి
చిక్కావు!..
మోసగాళ్ళ వలలో బందించబడ్డావు ...
ఇక దాచుకున్నావన్నీ దోసెస్తారు!..
అందుకే నీలోనేవే కుమిలిపోతున్నావు!...
ముళ్ళకంచెకు తగిలినజీవితాన్ని...
జాగ్రత్తగా తీసుకోవాలి...
లేకపోతే జీవితం చినిగిపోతుంది!..
అంతరంగాల తారంగాలపై...
ఆనందం పుట్టిన్నప్పుడే...
అనుకున్నగమ్యం చేరుతుంది...
పెదవులపైన పచ్చన్ని నవ్వులు ప్రతిపలిస్తాయి!..
నీ ధైర్యమే నిన్ను కాపాడుతుంది...
నీ ఊపిరి నీకు ఓ ఆయుధం!..
నీ నిట్టూర్పు నీకు ఓ తూట!..
యుద్ధం నీదే విజయం నీదే!...
నీకు నీవే బాధలనుంచి బయట పడాలి!..

**అంబటి నారాయణ**
**నిర్మల్**
**9849326801**

## రత్నపురం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్

**సూర్యాపేట జిల్లా వెలుతురు జూలై 01:**

బుధవారం రోజున మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రత్నపురం ను తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌరవ శ్రీ రమేష్ గారు, సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. అశోక్ గారు, సూర్యాపేట మండల విద్యాశాఖాధికారి శ్రీ శేషగాని శ్రీనివాస గౌడ్ గారు, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ హరికృష్ణ గారు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, వారి ప్రతిభ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.అదేవిధంగా ప్రీ–ప్రైమరీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బోధన తీరు, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. మహేష్ గారిని ఘనంగా సన్మానించి,ఉపాధ్యాయులందరినీ అభినందించారు.




## కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు

- **తెలంగాణలో కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు ఉందని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల పర్యటన పూర్తిగా < విఫలమైందని అన్నారు.**

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**




తెలంగాణలో కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు ఉందని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల పర్యటన పూర్తిగా విఫలమైందని అన్నారు.తెలంగాణ పరిస్థితులు, ఉద్యమ చరిత్రపై బీజేపీ నాయకత్వానికి అవగాహన లేదని విమర్శించారు. సోనియా గాంధీ నిర్ణయం, వేలాది మంది అమరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా ఉంటుందని అన్నారు.రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆయన, సంపన్న వర్గాల కోసమే బీజేపీ పనిచేస్తోందని ఆరోపించారు. అయోధ్య విరాళాల వ్యవహారం, కాళేశ్వరం అంశాలపై బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు.తెలంగాణలో మత విద్వేషాలకు తావు లేదని, మత చిచ్చు పెట్టే ప్రయత్నాలు సఫలం కావని స్పష్టం చేశారు. సీబీఐ, ఈడీ, ఎన్నికల సంఘాన్ని బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓట్ల తొలగింపు జరుగుతోందని కూడా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో చేశారు.

## ఖజానా పెంపుపై సర్కార్ నజర్

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరుల పెంపుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే బడ్జెట్‌కు అనుగుణంగా నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలంటే రాష్ట్ర సొంత ఆదాయం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న ఆదాయ వివరాలను, భవిష్యత్తు ప్రణాళికలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖజానాకు రావాల్సిన ప్రతి రూపాయి సకాలంలో చేరేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెట్టే కీలక సంస్థలైన హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ పనితీరుపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ రెండు సంస్థలు కేవలం భూముల కేటాయింపులకే పరిమితం కాకుండా, కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించడంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆదేశించారు. నగర విస్తరణ, పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా వనరులను సమర్థవంతంగా సమీకరిస్తూ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సంస్థల ఉన్నతాధికారులకు సూచించారు.ప్రభుత్వానికి ప్రధాన వనరులుగా ఉన్న వాణిజ్య పన్నులు (కమర్షియల్ టాక్స్), ఎక్సైజ్ శాఖ, మైనింగ్ (గనుల) శాఖల నుంచి వస్తున్న రాబడిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ కీలక శాఖల్లో ఎక్కడా కూడా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ఎలాంటి లీకేజీలు లేకుండా కచ్చితమైన నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పన్నుల వసూళ్లలో పారదర్శకత పెంచాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబడి పెంచే క్రమంలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు.రాష్ట్ర ఆదాయాన్ని క్రమబద్ధీకరించడానికి మరియు వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచడానికి ఒక ప్రత్యేక ‘చేజింగ్ సెల్’ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సెల్ నిరంతరం ఆదాయ వనరుల పురోగతిని, పన్నుల వసూళ్లను పర్యవేక్షిస్తుందని తెలిపారు. నిధుల సమీకరణ, ఆదాయం పెంపుదల విషయంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వీడాల్సిందేనని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరించారు. ప్రతి శాఖ తమకు అప్పగించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు అందేలా సరికొత్త సాంకేతికతను ఉపయోగించాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత సహాయంతో లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనర్హులను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా వారి ఖాతాల్లోకే నగదు బదిలీ అయ్యేలా 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్' విధానానికి ఈ జాబితాను అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ప్రభుత్వ ధనం ఆదా అవ్వడంతో పాటు అవినీతికి తావుండదని పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక ప్రణాళికలు ఎప్పుడూ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాబోయే బడ్జెట్‌ను ఎలాంటి ఊహాజనిత అంకెలు, అంచనాలతో కాకుండా.. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, వాస్తవ రాబడులను ఆధారంగా చేసుకుని 'వాస్తవిక బడ్జెట్'గా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అప్పుడే అనుకున్న పథకాలకు, పనులకు నిధుల కొరత లేకుండా సజావుగా సాగుతుందని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వివిధ సాగునీటి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా బడ్జెట్ ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధాన అడ్డంకిగా మారిన భూసేకరణ ప్రక్రియకు బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు, బాధితులకు సకాలంలో పరిహారం అందించి, పెండింగ్ పనులను వేగవంతం చేయడం ద్వారా ప్రాజెక్టుల ప్రయోజనాలను ప్రజలకు త్వరగా చేర్చవచ్చని అభిప్రాయపడ్డారు.

సచివాలయంలో జరిగిన ఈ కీలక ఆర్థిక సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు మరియు పలు శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, నిధుల సమీకరణకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు కింది స్థాయి వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, లీకేజీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రులు, అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

# కేటీఆర్‌కు జూపల్లి సవాల్.. నా లెక్కలు తప్పైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

- బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులన్న మంత్రి
- చర్చకు సిద్ధమైతే బీఆర్ఎస్ కార్యాలయానికే వస్తానని వెల్లడి
- ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే విజయమని ధీమా

**హైదరాబాద్ వెలుతురు జూలై 01:**

బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం మోపారని అన్నారు. తాను చెబుతున్న లెక్కలు తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని, అదే నిజమని తేలితే కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎల్పీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, డా. రాజేశ్ రెడ్డితో కలిసి మాట్లాడిన జూపల్లి.. కేటీఆర్ తీరు "పాడిందే పాడరా పాసు పళ్ల దాసు" అన్న చందంగా ఉందన్నారు. గతంలో చేసిందంతా చేసి ఇప్పుడు అమాయకుడిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇకనైనా మానుకోవాలని సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై తాను చెప్పిన లెక్కలు అబద్ధమని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి



రాజీనామా చేస్తానని జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికే వచ్చి చర్చకు సిద్ధమని, తాను చెప్పిన లెక్కలు తప్పని నిరూపిస్తే స్పీకర్‌కు రాజీనామా లేఖ ఇస్తానని ప్రకటిస్తూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పాలన నిజంగా అంత గొప్పగా ఉంటే ప్రజలు ఆ పార్టీని ఎందుకు గద్దె దించారని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ నేతల ఆస్తులు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా పెరిగాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో జల్సాలు చేసి, రాష్ట్ర ఖజానాకు చిల్లు పెట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు.కేటీఆర్, హరీష్‌రావులపై కూడా జూపల్లి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, అసెంబ్లీలో ప్రభుత్వం నిలదీసినప్పుడు హరీష్‌రావు ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని ప్రశ్నించారు. గారడీ మాటలతో ప్రజలను మరోసారి బురిడీ కొట్టించలేరని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.20,157 కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రైతు రుణమాఫీ అమలుకు నాలుగేళ్లు తీసుకుందని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు నిధుల కోసం ఔటర్ రింగ్ రోడ్డును లీజుకు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని జూపల్లి ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమని చెప్పిన కేసీఆర్.. దళితులకు మూడెకరాల భూమి, రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమ లక్ష్యాలకు, కేసీఆర్ పాలనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగలేదని, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగాయని ఆరోపించారు. తెలంగాణ సంపదను కొందరు కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు.హైదరాబాద్‌ను న్యూయార్క్ నగరంలా తీర్చిదిద్దుతామని చెప్పిన కేటీఆర్.. నగర అభివృద్ధిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను విస్మరిస్తున్నారని జూపల్లి అన్నారు. శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, పలు ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు.ప్రగతి భవన్, కొత్త సచివాలయం నిర్మాణం, సీఎం క్యాంపు కార్యాలయం ఖర్చులపై బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని జూపల్లి ఆరోపించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీనే తిరిగి అధికారంలోకి వస్తుందని జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు.

# సమైక్య సాహితి విశిష్ట పురస్కారాల ప్రదానం 4న

**కరీంనగర్ వెలుతురు జూలై 01:**

కరీంనగర్ సమైక్య సాహితి, ఏటా నిర్వహించే విశిష్ట పురస్కారాల ప్రదానోత్సవంఈనెల 4 న శనివారం సా॥ 5.00 గంటలకు స్థానిక ఫిల్మ్ భవన్ లో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, కె ఎస్ అనంతాచార్య లు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఐ.ఏ.ఎస్. అధికారి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ హాజరు కానున్నారు.అలాగే విశిష్ట అతిథులుగా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, గద్దర్ అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర, గౌరవ అతిథులుగా వాస్తు, జ్యోతిష్య పండితులు గోవర్ధనగిరి అనంతాచార్యులు నంది శ్రీనివాస్, సాహితీ గౌతమి అధ్యక్షులు హాజరు కానున్నారని వారు తెలిపారు.ఆచార్య రజనిశ్రీ పురస్కారాన్ని ప్రముఖ నృత్య కళాకారులు, ఆదివాసీ నృత్య నికేతన్ అధ్యక్షులు జె. రతన్ కుమార్ కు అందించనున్నారు.ఈ పురస్కార ప్రదాతగా జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వ్యవహరిస్తున్నారు.డాక్టర్ దారం నాగభూషణం పురస్కారాన్ని, ప్రముఖ చరిత్ర పరిశోధకులు, కవి కరిపె రాజ్ కుమార్ కు ప్రదానం చేస్తారు.ఈ పురస్కార ప్రదాత గాసీనియర్ ఫిజీషియన్ డాక్టర్. డి. రఘురామన్ , అందిస్తున్నారు.మాడిశెట్టి మల్లయ్య ఉపాధ్యాయ పురస్కారాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, ఛైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, ఎస్. రఘు కు అందించనున్నారు.ఈ పురస్కారాన్ని సమైక్య సాహితి అధ్యక్షులు మాడిశెట్టి గోపాల్ అందిస్తున్నారు.రావికంటి రామయ్య గుప్త పురస్కారాన్ని ప్రముఖ పద్యకవి, చతుర, విపుల పూర్వ ఎడిటర్ చంద్ర ప్రతాప్ కంతేటి కి అందజేయనున్నారు.పురస్కార ప్రదాత గా ఈనాడు పూర్వ డిప్యూటి న్యూస్ ఎడిటర్ రావికంటి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు.సంపత్ కుమారాచార్య పురస్కారాన్ని ప్రముఖ మృదంగ కళాకారులు నమిలికొండ వేణుగోపాల్ కు ప్రదానం చేస్తున్నారు. పురస్కార ప్రదాతగా సమైక్య సాహితి ప్రధాన కార్యదర్శి ఎస్.అనంతాచార్య వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమం లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందరూ ఆహ్వానితులేనని వారు తెలిపారు.

# గుడిసెలను తొలగించకుండా పట్టాలు ఇవ్వండి:జిల్లా డిఆర్ ఓ కి వినతి

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి జూలై 01:**



తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీల పిలుపు మేరకు నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా డి ఆర్ ఓ మాలతీ కి ఇండ్ల పట్టాలు,ఇండ్ల స్థలాల తొలగింపు,కేటాయింపు లపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఎం శివన్నారాయణ,న్యూడెమోక్రసీ అనురాధ,మాస లైన్ ప్రవీణ్ లు మాట్లాడుతూ వామపక్షల ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి గుడిసెలు వెయ్యించడం జరిగిందని,ఆ గుడిసెలను నేడు తొలగించాలని ప్రభుత్వం భావిస్తే పేద ప్రజలకు నష్టం కలుగుతుందని కావున వారికి పట్టాలు ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.అదే విధంగా డబల్ బెదురూమ్ కేటాయింపులో ఎల్ 2 పేరిట చూపిన సమాచారం నేడు వాహనాలు లేకున్నా వాహనాలు ఉన్నటు చూపి వారిని అనర్హులుగా చెయ్యడం అన్యాయమని వెంటనే అలాంటి వారికోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆరఎస్ హయాంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రజలకు లక్షలాది రూపాయలకు అమ్మి భూముల జోలికి పోకుండా పేద ప్రజలు వేసుకున్న గుడిసేలా దగ్గరికి వెళ్లడం అన్యాయమని కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారులను రక్షించినట్టేనని కావున ప్రభుత్వం కబ్జాదారుల వైపా లేక పేద ప్రజల వైపా తేల్చుకోవాలని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించీ మరో భూపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, దర్మేంద్ర,రచ్చకిషన్,సత్య ప్రసాద్,నిమ్మల నర్సింహులు,సిపిఎం నాయకులు నరేష్,న్యూడెమోక్రసీ నాయకులు శివబాబు,శ్యామ్,జయసుధ,సురేష్,ఫాతిమా,మాస్ లైన్ నాయకులు లక్ష్మీభాయ్, కనకమ్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో సందడి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ చేతుల మీదుగా జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ, పులావ్ హట్ ప్రారంభం

**అమీన్‌పూర్, వెలుతురు జూలై 1:**

పర్యావరణ కాలుష్యాన్ని నివారించే దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు సూచించారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి పేట, ఇక్రిశాట్ కాలనీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 'జెన్–జెడ్ బ్యాటరీ స్కూటీ' షోరూం మరియు 'పులావ్ హట్' హోటళ్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ గారితో కలిసి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "పర్యావరణ హితమైన బ్యాటరీ వాహనాలను ప్రోత్సహించేందుకు కేంద్రం అందిస్తున్న రాయితీలను ప్రజలు ఉపయోగించుకోవాలి. కొత్తగా ప్రారంభమైన ఈ బ్యాటరీ షోరూం అమీన్‌పూర్ పరిధిలో మంచి ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను. అలాగే, కొత్తగా ప్రారంభించిన పులావ్ హట్ హోటల్ యాజమాన్యం రుచికరమైన భోజనాన్ని అందిస్తూ, వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ గారు మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో ఇటువంటి ఆధునిక వ్యాపార సంస్థలు రావడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బి





ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్ గౌడ్, స్థానిక నాయకులు, వ్యాపారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్ష....సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి జూలై 01:**

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్దిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను బుధవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ మంజూరు లబ్దిదారుల వివరాలు :–127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పంచశీల కాలనీకి చెందిన మధుస్మిత జెన తండ్రి సురేందర్ కుమార్ జెన (రూ.1,50,000/–లక్షలు). 131 –కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఎస్.వీ. విజయలక్ష్మి భర్త ఫ్రాన్సిస్ (రూ.5,00,000/– లక్షలు).ఈ కార్యక్రమంలో







కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి. నజీరుద్దీన్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, ఎర్వ సాయికిరణ్ (బంటీ), రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, నాగేష్, దిలీప్, మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమణ మూర్తి, సీతారామయ్య, రామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి భాగ్యలక్ష్మి కాలనీ తూట్లు

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూలై 01:**

భూగర్భ జలాలు అడుగంటుతున్న సందర్భంగా వాల్టా చట్టానికి భాగ్యలక్ష్మి కాలనీలో తూట్లు పొడుస్తున్నారు. నడిరోడ్డుపై బోరువేస్తూ అజమైస్ చెలాయిస్తున్న భాగ్యలక్ష్మి నగర్ వాసి శ్రీనివాస్ రోడ్డును ఆక్రమించి అక్రమంగా బోరువేస్తూ హల్చల్ చేస్తున్నారు. ప్రజల నర్సి రోడ్డుపై బోరు వేయడం నేరమని తెలిసి ఏకంగా 300 ఫీట్లు బోర్ వేశారు. ఆర్ఐ విజయకుమార్ బోరు వేయకూడదని బోరు పనులు నిలిపివేశారు.





స్థానికుల ఫిర్యాదుతో బోరు మోటర్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని బోధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా బోర్ల తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనకు విరుద్ధంగా రోడ్డుపై నిర్ధాక్షణంగా నిర్లజ్జగా బోర్లు వేస్తూ కాలం వెలదీస్తున్నారు. బోర్లు వేయకూడదని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ బోర్లు వేస్తూ అడిగిన వారిపై ఎదురుదాడికి తిరుగుతున్నారని స్థానికులు వాపోయారు.

# కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆకుబత్తిని విజయ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు జూలై 01:**

రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ గారి అధ్యక్షతన కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ గారిని కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుస్సా కుమార్ గారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం జిల్లా అధ్యక్షుడిగా విజయ్ కుమార్ గారు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుబత్తిని విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్‌ల హక్కుల సాధన, గౌరవ పరిరక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకొని నిస్వార్థంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నాయకులు మరియు పలువురు ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రామదాస్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు

**మర్రిగూడ వెలుతురు జూలై 01:**

మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత అహర్నిశలు పేద ప్రజలగురించి వారి ఆరోగ్య పరిస్థితిల గురించి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించే ఉత్తమ నాయకుడు అభినవ దానకర్ణుడు మన శాసనసభ్యులు



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మరల నియమితులైన రామదాసు శ్రీనివాస్ మరియు మండల పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు , మండల ప్రాదేశిక సభ్యులు మరియు సర్పంచ్‌లు కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రామదాసు శ్రీనివాస్ కు అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు . మండలంలో పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని తమరి పేరు నిలబెడతామని రామదాసు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల జిల్లా ప్రాదేశిక సభ్యులు మేతరి యాదయ్య , మండల ప్రాదేశిక సభ్యులు వెంకట పేట బాలయ్య, మర్రిగూడెం సర్పంచ్ వీరమల్ల రజిత లోకేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, కమ్మ గూడెం మాజీ సర్పంచ్ ఉద్రయ్య, తిరగల్ల పెళ్లి సర్పంచ్, నాయకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు వెంకటరెడ్డి, పదం రవి , పందుల జంగయ్య, జిల్లా అలివేలు కృష్ణా, గునుగంటి నర్షంహ, రాపోలు యాదగిరి, పాల్వాయి అనిల్ రెడ్డి, నిందు దీపిక ,కుంభం శ్రీనివాస్ రెడ్డి, వరప్రాసాద్ మాతంగి నవీన్, పులిమామిడి నరసింహారెడ్డి, ఐటపాక జంగయ్య, జంగిలీ రవి, ఎంపీటీసీ ఎరువుల శ్రీశైలం, మెతరీ శంకర్, ఎనమల్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ వెలుతురు జూలై 01:**

మేడ్చల్ జిల్లా రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయ సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీపై ఆర్టీసీ బస్సుల కల్పన వంటి పథకాల ద్వారా వారి ఆర్థిక పురోగతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు రమణి, నిర్మల, మంజుల, కౌసల్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మధుసూదన్, రఘు రెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, బలరాం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు .



# ఇరాన్ సుప్రీం లీడర్ అంత్యక్రియలకు మల్లికార్జున ఖర్గేకు ఆహ్వానం!

- వచ్చే వారం జరగనున్న అయతోల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు
- కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని ఖరారు చేసే పనిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే
- భారత ప్రభుత్వం తరపున హాజరుకానున్న కేంద్ర మంత్రి పవిత్ర మార్గరీటా, బీహార్ గవర్నర్



**న్యూఢిల్లీ, వెలుతురు జూలై 01:**

ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఇరాన్ ప్రభుత్వం నుండి అధికారిక ఆహ్వానం అందింది. ఖర్గేతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు సల్మాన్ ఖుర్షీద్, పవన్ ఖేరాలను కూడా ఈ కార్యక్రమాలకు ఇరాన్ ఆహ్వానించింది. వచ్చే వారం ఈ అంత్యక్రియల వేడుకలు జరగనున్నాయి. ఇరాన్ పర్యటనకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున వెళ్లే ప్రతినిధి బృందాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ప్రస్తుతం ఖరారు చేస్తున్నారని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం అధినేత సల్మాన్ ఖుర్షీద్ వెల్లడించారు.

గత మూడు దశాబ్దాలుగా ఇరాన్‌ను శాసించిన సుప్రీం లీడర్ అలీ ఖమేనీ, ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక దాడుల్లో మరణించిన సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియల కార్యక్రమాలను జూలై 5, 6, 7 తేదీల్లో టెహ్రాన్, కోమ్ నగరాల్లో నిర్వహించనున్నారు. అనంతరం జూలై 9వ తేదీన మషద్ నగరంలో తుది అంత్యక్రియల ప్రక్రియ పూర్తి కానుంది.

ఈ అంత్యక్రియల కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వ్యక్తిగతంగా ఆహ్వానించారు. అయితే, భారత ప్రభుత్వం తరపున అధికారిక ప్రతినిధులుగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా, బీహార్ గవర్నర్ అతా హస్నైన్ ఈ వేడుకల్లో పాల్గొని నివాళులర్పించనున్నారు. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న ఈ కార్యక్రమానికి వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖులు హాజరు కానున్నారు.

## నూతన సాంకేతికతను అందిపుచ్చుకోండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి: రాష్ట్రపతి

- ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవాలని పిలుపు
- సమాజానికి సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన
- 2047 అభివృద్ధి చెందిన భారత లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర
- తొలి విద్యార్థి బృందానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని లోకేశ్
- పతక విజేతలందరికీ మంత్రి అభినందనలు
- రాష్ట్రపతి జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని ప్రశంస



**ఆంధ్రప్రదేశ్ వెలుతురు జూలై 01:**

కృత్రిమ మేధ, సమాచార విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులు నైపుణ్యం సాధించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు, పతకాలు ప్రదానం చేసి ప్రసంగించారు.విద్యార్థులు ఎన్నో ఆశయాలు, కలలతో విశ్వవిద్యాలయాల్లో అడుగుపెడతారని రాష్ట్రపతి పేర్కొన్నారు. విద్యాభ్యాస కాలంలో చూపిన కృషి, అంకితభావాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. సమాజానికి సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్రపతి సూచించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత నిర్మాణ లక్ష్యాల సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని, ఆ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థులు చదివినా తొలి విద్యార్థి బృందానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తు కలలను సాకారం చేసుకునేందుకు ఈ స్నాతకోత్సవం ఒక కొత్త వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవిత ప్రయాణం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.

## తమిళనాట పొలిటికల్ హైడ్రామా

**చెన్నై వెలుతురు జూలై 01:**

తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలో కొద్దిరోజుల క్రితమే ఏర్పాటైన కొత్త ప్రభుత్వాన్ని ఎలాగైనా పడగొట్టాలని ప్రతిపక్ష డీఎంకే పార్టీ అడ్డదారుల్లో ప్రయత్నిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి నిర్మల్ కుమార్ బుధవారం నాడు తీవ్ర సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలోకి రాలేకపోయిన కసితో ఉన్న డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్, తమ కూటమికి చెందిన ఎమ్మెల్యేలను తీవ్ర ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం పెట్టి, దానిని గెలిపించుకోవడం ద్వారా విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు డీఎంకే నేతలు తెరవెనుక నల్లధనంతో రాజకీయం చేస్తున్నారని మంత్రి నిర్మల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి నిర్మల్ కుమార్ చేసిన ఆరోపణలను నిజం చేస్తూ తమిళగ వెట్రి కళగం పార్టీకి చెందిన శాసన సభ్యుడు (ఎమ్మెల్యే) ఎన్. ఇళయరాజా మీడియా ముందుకు వచ్చి సంచలన విషయాలు వెల్లడించారు. తమిళనాడు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి మరియు స్పీకర్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలంటూ డీఎంకే పార్టీకి చెందిన ముఖ్య నేతలు తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని ఆయన ఆరోపించారు. తమకు అనుకూలంగా మారితే ఏకంగా రూ.35 కోట్ల భారీ మొత్తాన్ని లంచంగా ఇస్తామని ఆశ చూపించారని ఇళయరాజా బహిరంగంగా ప్రకటించారు. తమిళనాడులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు (హార్స్ ట్రేడింగ్) డీఎంకే బరితెగించిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ బేరసారాలకు సంబంధించిన పూర్తి వివరాలతో జూన్ 29వ తేదీన టీవీకే ఎమ్మెల్యే ఎన్. ఇళయరాజా స్వయంగా గ్రేటర్ చెన్నై పోలీస్ కమిషనర్‌ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదు పత్రంలో ఆయన అసలు ఏం జరిగిందో క్షుణ్ణంగా వివరించారు. "కొన్ని రోజుల క్రితం తిరునావుక్కరసు అనే వ్యక్తి నన్ను కలవడానికి వచ్చాడు. తాను 'ఇండియన్ పొలిటికల్ డెమోక్రటిక్ స్ట్రాటజీస్' అనే పొలిటికల్ ఎగ్జిట్ పోల్ మరియు సర్వే సంస్థను నడుపుతున్నానని నమ్మబలికాడు. తాను ఒక ప్రధాన రాజకీయ పార్టీ అయిన డీఎంకే అగ్రనేతల అభ్యర్థన మేరకే నేరుగా నా వద్దకు రాయబారానికి వచ్చినట్లు స్పష్టంగా చెప్పాడు" అని ఇళయరాజా తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఇళయరాజా ఫిర్యాదు ప్రకారం.. ఆ నిందితుడు తిరునావుక్కరసు మాట్లాడుతూ, త్వరలోనే తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఒక బలమైన అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నాయని చెప్పాడు. ప్రస్తుత విజయ్ ప్రభుత్వ పతనాన్ని కాంక్షిస్తూ పెట్టే ఆ తీర్మానానికి టీవీకే ఎమ్మెల్యే అయిన ఇళయరాజా మద్దతుగా ఓటు వేయాలని కోరాడు. అలా చేస్తే డీఎంకే తరపున రూ.35 కోట్లు ముడుతాయని ఆశ చూపాడు. అయితే ప్రజాక్షేమం కోరి గెలిచిన తాను ఆ దురాశ గల ప్రతిపాదనను ముఖం మీదే తిరస్కరించానని ఎమ్మెల్యే చెప్పారు. దీంతో కోపానికి గురైన తిరునావుక్కరసు, ఈ లంచం వ్యవహారాన్ని గానీ, డీఎంకే నేతల పేర్లను గానీ ఎవరికైనా చెబితే ప్రాణాలతో ఉండవని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తనను తీవ్రంగా బెదిరించాడని ఇళయరాజా ఆరోపించారు.ఎమ్మెల్యే ఇళయరాజా ఇచ్చిన పక్కా ఆధారాలు, ఫిర్యాదుపై గ్రేటర్ చెన్నై పోలీసులు తక్షణమే స్పందించారు. చెన్నైలోని డి1 ట్రిప్లికేన్ పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వ లంచజూపడం, ప్రజాప్రతినిధులను బెదిరించడం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి నిందితుల కోసం గాలించాయి. ఈ క్రమంలోనే చెన్నై అరుంబాక్కం ప్రాంతానికి చెందిన ప్రధాన నిందితుడు తిరునావుక్కరసును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనితో పాటు ఈ కుట్రలో భాగస్వాములుగా ఉన్న తిరుచిరాపల్లికి చెందిన నరేశ్, చెన్నై మేడవక్కం ప్రాంతానికి చెందిన త్యాగరాజన్ అనే మరో ఇద్దరిని బుధవారం నాడు పోలీసులు అధికారికంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కస్టడీలో ఉన్న ముగ్గురు నిందితులను సుదీర్ఘంగా విచారించగా, తమిళనాడు రాజకీయాలను కుదిపేసే మరికొన్ని సంచలన నిజాలు బయటపడ్డాయి. ఈ ఆపరేషన్ వెనుక డీఎంకే పార్టీకి చెందిన అత్యంత ప్రభావవంతమైన నేతలు ఉన్నట్లు ఆధారాలు లభించాయి. డీఎంకే ప్రభుత్వంలో మాజీ మంత్రిగా పనిచేసిన, ప్రస్తుత కోయంబత్తూరు సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. సెంథిల్ బాలాజీ సోదరుడైన వి. అశోక్ కుమార్ స్వయంగా ఈ కుట్రను నడిపినట్లు తెలిసింది. చెన్నై నగరంలో నిందితుడు నరేశ్‌ను అశోక్ కుమార్ రహస్యంగా కలిశాడని.. వి. సెంథిల్ బాలాజీ, అతని తమ్ముడు అశోక్ కుమార్ ఇచ్చిన కచ్చితమైన ఆదేశాల మేరకే తాము రూ.35 కోట్ల డబ్బుతో టీవీకే ఎమ్మెల్యేకు ఎర వేసినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై మరింత లోతుగా సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు చెన్నై పోలీసులు ప్రకటించారు.ఇటీవల తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆ రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఒక సరికొత్త రికార్డును సృష్టించాయి. దశాబ్దాల కాలంగా తమిళనాట మార్చి మార్చి అధికారాన్ని పంచుకుంటున్న ద్రావిడ దిగ్గజాలు డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల ఏకఛత్రాధిపత్యానికి ప్రజలు స్వస్తి పలికారు. కోట్లాది మంది అభిమానుల అండతో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీని స్థాపించి, మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగిన అగ్రనటుడు విజయ్ ఊహించని ప్రజాదరణతో సంచలన విజయాన్ని నమోదు చేశారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఏకంగా 108 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన పూర్తి మెజారిటీ (మ్యాజిక్ ఫిగర్)కి కొద్దిపాటి దూరంలో నిలిచిపోయింది.సొంతంగా స్పష్టమైన మెజారిటీ రాకపోయినప్పటికీ, రాష్ట్రంలో డీఎంకే అవినీతి పాలనకు చెక్ పెట్టడమే లక్ష్యంగా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్, దేశంలోని ప్రధాన వామపక్ష (కమ్యూనిస్ట్) పార్టీలు నటుడు విజయ్‌కు పూర్తి మద్దతు ప్రకటించాయి. ఈ పార్టీల ఎమ్మెల్యేల మద్దతుతో విజయ్ విజయవంతంగా తమిళనాడు 13వ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఎలాగైనా ఈ సంకీర్ణ ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ అధికారం దక్కించుకోవాలని డీఎంకే పగటికలలు కంటోందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. తమ కూటమి ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడుపోయే ప్రసక్తే లేదని, డీఎంకే ఎన్ని కుతంత్రాలు చేసినా ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ఈ ఆదర్శ ప్రభుత్వం ఐదేళ్ల పాటు విజయవంతంగా కొనసాగుతుందని టీవీకే శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com